
# అంజన్న సన్నిధిలో పవన్‌కల్యాణ్




TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
ఆదివారం జూన్ 30,2024




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం జూన్ 30,2024 పేజీలు :8 వెల :రూ 6/-

# జయహెూ జగజ్జేత

## భారత్‌దే టీ20 ప్రపంచకప్

### ఉత్కంఠభరిత ఫైనల్లో దక్షిణాఫ్రికాపై విజయం

### మెరిసిన కోహ్లి, అక్షర్, హార్దిక్, బుమ్రా, అర్ష్‌దీప్







**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఎదురైన పరాభవం గుర్తొస్తుంటే బాధ రెట్టింపవుతోంది. టీవీల ముందు కూర్చున్న ప్రతి భారత అభిమానీ పరాభవానికి సిద్ధమైపోయాడు. నీళ్లు నిండిన కళ్లతో, బరువెక్కిన హృదయంతో! ఒక్కరంటే ఒక్కరైనా రోహిత్‌సేన కప్పు గెలుస్తుందని ఊహించి ఉండరు! ఎందుకంటే ఫైనల్లో గెలవడానికి దక్షిణాఫ్రికా చేయాల్సింది 24 బంతుల్లో 26 పరుగులే. అలాంటి స్థితిలో ఓ జట్టు ఓడిపోతుందని ఎవరైనా కలలోనైనా అనుకుంటారా! కానీ అద్భుతమే జరిగింది. ఓటమి కోరల్లో నుంచి నమ్మశక్యం కాని రీతిలో పుంజుకున్న టీమ్‌ఇండియా.. దక్షిణాఫ్రికా నుంచి విజయాన్ని లాగేసుకుంది. నరాలు తెగే ఉత్కంఠ మధ్య ముగిసిన పోరులో 7 పరుగుల తేడాతో గెలిచి దేశాన్ని సంబరాల్లో ముంచెత్తింది. రెండొందల పరుగులు చేయొచ్చనుకున్న పిచ్‌పై మొదట భారత్ 7 వికెట్లకు 176 పరుగులే చేసింది. కోహ్లి (76), అక్షర్ (47) రాణించారు. ఛేదనలో హార్దిక్ (3/20), బుమ్రా (2/18), అర్ష్‌దీప్ (2/20) సూపర్ బౌలింగ్‌కు దక్షిణాఫ్రికా 8 వికెట్లకు 169 పరుగులే చేయగలిగింది. మ్యాచ్ మలుపు తిరిగిన తీరు నభూతో..!ఛేదనలో 16 ఓవర్లకు దక్షిణాఫ్రికా స్కోరిది. ఒకవైపు విధ్వంసక మిగతా 2 పేజీలో

# అంచనాలు అడ్డగోలుగా పెంచేస్తారా?

**వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వ్యయం రూ 626కోట్లు పెరగటం పై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం. ఫోరెన్సిక్ ఆడిట్ కు ఆదేశం**

### ఓరుగల్లు అభివృద్ధిపై సుదీర్ఘ సమీక్ష

### మంత్రులతో కలిసి పర్యటన

### వనమహోత్సవానికి శ్రీకారం



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

వరంగల్‌లో నిర్మిస్తున్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ అంచనా వ్యయాన్ని అడ్డగోలుగా ఎందుకు పెంచారని.. మౌఖిక ఆదేశాలతో ఏకంగా రూ.626 కోట్లు అదనంగా ఎలా ఖర్చు చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. శనివారం ఆయన మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవి గుప్తా, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి వరంగల్, హనుమకొండ జిల్లాల్లో పర్యటించారు. సీఎం మొదట హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో వరంగల్ జిల్లా గీసుకొండ, సంగెం మండలాల పరిధిలో నిర్మిస్తున్న కాకతీయ మెగా జౌళి పార్కుకు చేరుకున్నారు. కైటెక్స్ వస్త్ర పరిశ్రమ ఆవరణలో మొక్కలు నాటి 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వెళ్లి పరిశీలించారు. తర్వాత వివిధ అంశాలపై హనుమకొండ సమీకృత కలెక్టరేట్‌లో మంత్రులు, సంబంధిత అధికారులతో కలిసి సుమారు 2 గంటలసేపు సమీక్ష నిర్వహించారు.మొదట రూ.1100 కోట్లుగా అంచనా వేసిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ వ్యయాన్ని.. ఏకంగా రూ.1726 కోట్లకు ఎలా పెంచారని రేవంత్‌రెడ్డి అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.నిర్దేశిత గడువులోగా యుద్ధప్రాతిపదికన ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిందేనని ఆదేశించారు. నిర్మాణ వ్యయంపై పూర్తిస్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. వరంగల్‌ను ఆరోగ్యనగరంగా తీర్చిదిద్దాలని సూచించారు. హైదరాబాద్‌లోని నిలోఫర్ తరహాలో ఓరుగల్లులోనూ పిల్లల చికిత్స కోసం అత్యాధునిక ఆసుపత్రి నిర్మించాలని, ఎంజీఎం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం, కంటి, క్షయ ఆసుపత్రులు ఇక్కడే ఉన్నందున అన్నిటినీ అనుసంధానం చేస్తూ హెల్త్‌సిటీని తీర్చిదిద్దాలని సూచించారు. ఇప్పుడున్న ఆటోనగర్‌ను మరోచోటుకు తరలించి, ఆ స్థలాన్ని హెల్త్‌సిటీ కోసం వినియోగించాలని చెప్పారు.

**మాస్టర్‌ప్లాన్ 2050 రూపొందించండి**

హైదరాబాద్‌తో సమానంగా వరంగల్ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తామని సీఎం తెలిపారు. తెలంగాణకు సాంస్కృతిక రాజధాని, వారసత్వ నగరమైన వరంగల్ విశిష్టతను, చారిత్రక వైభవాన్ని కాపాడుకుంటూ నిర్దిష్టమైన ప్రణాళికలు రచించాలని, సమగ్రాభివృద్ధికి 'మాస్టర్ ప్లాన్ 2050' రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ అభివృద్ధిపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 20 రోజులకోసారి సమీక్షించాలని సూచించారు. భూసేకరణ పూర్తి చేశాకే ఇన్నర్, ఔటర్ రింగురోడ్డు పనులు మొదలుపెట్టాలని చెప్పారు. రెండు జాతీయ రహదారులు అనుసంధానమయ్యేలా ఔటర్ రింగు రోడ్డు ఉండాలని, ఔటర్ నుంచి మెగా జౌళి పార్కుకు కనెక్టివిటీ ఉండాలని సూచించారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, డంపింగ్‌యార్డు తదితర అంశాలపై తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ వరంగల్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా), ఇతర ప్రభుత్వ శాఖలు చేపట్టనున్న అభివృద్ధి పనుల కోసం అధికారులు రూ.6115 కోట్లతో ప్రతిపాదనలు సమర్పించగా.. ఆ నిధులను విడతలవారీగా విడుదల చేస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. మిగతా 2 పేజీలో

# పీసీసీ మాజీ అధ్యక్షుడు డీఎస్ కన్నుమూత

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**



పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ అలియాస్ డీఎస్(76) కన్నుమూశారు. హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యేకాలనీలోని తన నివాసంలో శనివారం తెల్లవారుజామున 3.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం తెల్లవారుజామున తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తన తండ్రి పార్థివదేహాన్ని చూసి డీఎస్ పెద్దకుమారుడు సంజయ్ కంటతడి పెట్టారు. పార్లమెంట్ సమావేశాల మిగతా 2 పేజీలో

# రేషన్ మాఫియా అక్రమాలపై సీఐడీ విచారణ



**అక్షర విజేత తెలంగాణ స్టేట**

పేదల పొట్టకొట్టి ఆఫ్రికన్ దేశాలకు బియ్యం ఎగుమతి చేస్తున్నారు. ద్వారంపూడి కుటుంబం కాకినాడ పోర్టును ఎలా కబ్జా చేసిందో.. ఎలా వినియోగించుకుందో ఇన్నాళ్లూ విన్నాను. కాకినాడలోని గోదాములు, యాంకరేజ్ పోర్టులో పరిస్థితి చూసి ఆశ్చర్యపోయాను. రేషన్ మాఫియా అక్రమాలపై సమగ్ర నివేదిక తయారుచేసి ఈ కేసును సీఐడీకి అప్పగిస్తాం' అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. అన్ని మిగతా 2 పేజీలో






# రేషన్ మాఫియా అక్రమాలపై సీఐడీ విచారణ

**పేదల పొట్టకొట్టి.. ఆఫ్రికన్ దేశాలకు బియ్యం తరలిస్తున్నారు**

**ద్వారంపూడి కుటుంబం అక్రమాలు చూసి ఆశ్చర్యపోయా**

**తనిఖీలు పూర్తయ్యేవరకు పోర్టులో బియ్యం ఎగుమతుల నిలిపివేత**

**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి



యాంకరేజ్ పోర్టులో తనిఖీలు చేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

'పేదల పొట్టకొట్టి ఆఫ్రికన్ దేశాలకు బియ్యం ఎగుమతి చేస్తున్నారు. ద్వారంపూడి కుటుంబం కాకినాడ పోర్టును ఎలా కబ్జా చేసిందో.. ఎలా వినియోగించుకుందో ఇన్నాళ్లూ విన్నాను. కాకినాడలోని గోదాములు, యాంకరేజ్ పోర్టులో పరిస్థితి చూసి ఆశ్చర్యపోయాను. రేషన్ మాఫియా అక్రమాలపై సమగ్ర నివేదిక తయారుచేసి ఈ కేసును సీఐడీకి అప్పగిస్తాం' అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. అన్ని గోదాముల్లో లోతుగా తనిఖీలు చేయిస్తామని.. అక్రమాలకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీలు పూర్తయ్యేవరకు షిప్పింగ్ మొత్తం నిలిపేయాలని పోర్టు అధికారులను ఆదేశించారు. యాంకరేజి పోర్టులో గోదాములు, బార్జిల్లో బియ్యం తరలిస్తున్న లంగరు రేవు పరిశీలించారు.

12,915 టన్నుల బియ్యం స్వాధీనం..

కాకినాడ జిల్లాలో నిర్వహించిన రెండు రోజుల తనిఖీల్లో మొత్తం ఎనిమిది గోదాముల్లో ప్రభుత్వం పేదలకు సరఫరాచేస్తున్న బియ్యం ఉన్నట్లు ఆధారాలతో దొరికిందని.. 12,915 టన్నుల నిల్వలు సీజ్ చేశామని మంత్రి మనోహర్ వెల్లడించారు. కలెక్టరేట్‌లో శనివారం సమీక్ష నిర్వహించారు. మీడియాతో మాట్లాడుతూ.. శుక్రవారం లవన్ ఇంటర్నేషనల్, అయ్యప్ప ఎక్స్‌పోర్ట్స్ (బిబో), విశ్వప్రియ ఎక్స్‌పోర్ట్స్, సరళ ఫుడ్స్, సార్టెక్స్ ఇండియా, వి.ఎస్.రాజు గోదాముల్లో తనిఖీ చేసి 7,615.94 టన్నులు సీజ్ చేశామన్నారు. శనివారం కాకినాడ యాంకరేజి పోర్టులోని అశోక్ ఇంటర్నేషనల్ గోదాములో 2,800 టన్నులు, హెచ్1 గోదాములో 2,300 టన్నులు సీజ్ చేశామన్నారు. వీఎస్‌రాజు గోదాములో 2023- 24 పీడీఎస్ బియ్యం ట్యాగ్‌లు దొరికాయని, కేసులు పెడతామన్నారు. గోదాముల్లో ఎవరు.. ఏ స్టాక్ తీసుకొచ్చి నిల్వ చేశారో తెలియదన్నట్లు వ్యవహరిస్తే ఊరుకోబోమని పోర్టు అధికారి ధర్మశాస్త్రపై ఆగ్రహం వ్యక్తంచేశారు. పౌరసరఫరాల వ్యవస్థల్లో లోపాలపై 6ఏ కేసులు, తూనికలు- కొలతల శాఖ ద్వారా చర్యలు, పోలీసుశాఖ ద్వారా క్రిమినల్ కేసులూ ఉంటాయన్నారు. పట్టుబడిన బియ్యం గురించి ప్రశ్నిస్తే కొంతమంది తమిళనాడు పౌరసరఫరాల శాఖకు, ఇతర ప్రాంతాలకు పంపుతున్నామని చెబుతున్నారని... అది సరికాదన్నారు. పీడీఎస్ బియ్యం దారి మళ్లించినట్లు తేలిందని.. నూటికి నూరుశాతం క్రిమినల్ కేసులు పెడతామన్నారు.

కాకినాడలోని అశోక్ ఇంటర్నేషనల్ గోదాములో నిల్వ ఉంచిన బియ్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

లక్షల మందికి అన్యాయం చేశారు

సామాన్యుడి పొట్ట కొట్టి అద్భుతంగా పాలిస్తున్నామని చెప్పుకొని లక్షల మందికి వైకాపా ప్రభుత్వం అన్యాయం చేసిందని నాదెండ్ల వ్యాఖ్యానించారు. కేజీ బియ్యానికి ప్రభుత్వం రూ.39 ఖర్చుచేసి.. పేదలకు రూపాయికి ఇస్తుంటే దళారులు రూ.8, రూ.10 ఇచ్చి కొనుక్కుంటున్నారని తెలిపారు. కాకినాడలో వ్యవస్థీకృత మాఫియా పోర్టును అడ్డాగా మార్చుకుని అవినీతికి పాల్పడుతోందన్నారు. రూ.కోట్ల ప్రజాధనాన్ని ఒక కుటుంబం కోసం ఎలా ఉపయోగించుకున్నారో అందరికీ తెలుసన్నారు.

నేనొస్తున్నానని తెలిసి నిల్వలు తరలించేశారు

కాకినాడ పోర్టు అంటే అందరూ భయపడుతున్నారని.. సొంతంగా నౌక ఏర్పాటుచేసుకునే స్థాయికి అక్రమార్కులు ఎదిగారంటే.. ఎంత బియ్యం ఆఫ్రికన్ దేశాలకు ఎగుమతి చేశారో అర్థంచేసుకోవచ్చని మంత్రి అన్నారు. ఇతర దేశాల్లో వీరికి ఖాతాలున్నాయని.. పలు రాష్ట్రాల నుంచి సరకు తెస్తున్నారని ఆరోపించారు. తన పర్యటన ఉందని తెలిసి మూడు, నాలుగు రోజులుగా చాలా నిల్వలు తరలించేశారని.. టోల్‌గేట్ల దగ్గర పదిరోజుల సీసీటీవీ ఫుటేజ్ తెప్పించుకుని అందరిపైనా చర్యలు తీసుకుంటామన్నారు. క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు సీఐడీని భాగస్వామ్యం చేయాలని నిర్ణయించామన్నారు.

ధాన్యం సొమ్ము రూ.వెయ్యి కోట్లు ఖాతాల్లో వేస్తాం

వచ్చే సీజన్‌కల్లా ధాన్యం కొనుగోళ్లలో జాగ్రత్తలు తీసుకుంటామని, పీడీఎస్ బియ్యం పంపిణీలో లోపాలు సరిదిద్దుతామని మంత్రి మనోహర్ తెలిపారు. రైతులకు ఇవ్వాల్సిన ధాన్యం బకాయిల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లకు వివరిస్తే స్పందించి రూ.1,600 కోట్లలో రూ.వెయ్యి కోట్లు విడుదల చేస్తామని తెలిపారన్నారు. నాలుగైదు రోజుల్లో సొమ్ము ఖాతాల్లో పడుతుందని.. మిగిలిన రూ.600 కోట్లు నాబార్డ్, ఇతర బ్యాంకులతో మాట్లాడి విడుదలకు చర్యలు తీసుకుంటామన్నారు.

# అంచనాలు అడ్డగోలుగా పెంచేస్తారా?

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి



వరంగల్‌లో నిర్మిస్తున్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ అంచనా వ్యయాన్ని అడ్డగోలుగా ఎందుకు పెంచారని.. మౌఖిక ఆదేశాలతో ఏకంగా రూ.626 కోట్లు అదనంగా ఎలా ఖర్చు చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. శనివారం ఆయన మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవి గుప్తా, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి వరంగల్, హనుమకొండ జిల్లాల్లో పర్యటించారు. సీఎం మొదట హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో వరంగల్ జిల్లా గీసుకొండ, సంగెం మండలాల పరిధిలో నిర్మిస్తున్న కాకతీయ మెగా జౌళి పార్కుకు చేరుకున్నారు. కైటెక్స్ వస్త్ర పరిశ్రమ ఆవరణలో మొక్కలు నాటి 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వెళ్లి పరిశీలించారు. తర్వాత వివిధ అంశాలపై హనుమకొండ సమీకృత కలెక్టరేట్‌లో మంత్రులు, సంబంధిత అధికారులతో కలిసి సుమారు 2 గంటలసేపు సమీక్ష నిర్వహించారు.మొదట రూ.1100 కోట్లుగా అంచనా వేసిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ వ్యయాన్ని.. ఏకంగా రూ.1726 కోట్లకు ఎలా పెంచారని రేవంత్‌రెడ్డి అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. నిర్దేశిత గడువులోగా యుద్ధప్రాతిపదికన ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిందేనని ఆదేశించారు. నిర్మాణ వ్యయంపై పూర్తిస్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. వరంగల్‌ను ఆరోగ్యనగరంగా తీర్చిదిద్దాలని సూచించారు. హైదరాబాద్‌లోని నిలోఫర్ తరహాలో ఓరుగల్లులోనూ పిల్లల చికిత్స కోసం అత్యాధునిక ఆసుపత్రి నిర్మించాలని, ఎంజీఎం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం, కంటి, క్షయ ఆసుపత్రులు ఇక్కడే ఉన్నందున అన్నిటినీ అనుసంధానం చేస్తూ హెల్త్‌సిటీని తీర్చిదిద్దాలని సూచించారు. ఇప్పుడున్న ఆటోనగర్‌ను మరోచోటుకు తరలించి, ఆ స్థలాన్ని హెల్త్‌సిటీ కోసం వినియోగించాలని చెప్పారు.

మాస్టర్‌ప్లాన్ 2050 రూపొందించండి

హైదరాబాద్‌తో సమానంగా వరంగల్ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తామని సీఎం తెలిపారు. తెలంగాణకు సాంస్కృతిక రాజధాని, వారసత్వ నగరమైన వరంగల్ విశిష్టతను, చారిత్రక వైభవాన్ని కాపాడుకుంటూ నిర్దిష్టమైన ప్రణాళికలు రచించాలని, సమగ్రాభివృద్ధికి 'మాస్టర్ ప్లాన్ 2050' రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ అభివృద్ధిపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 20 రోజులకోసారి సమీక్షించాలని సూచించారు. భూసేకరణ పూర్తి చేశాకే ఇన్నర్, ఔటర్ రింగురోడ్డు పనులు మొదలుపెట్టాలని చెప్పారు. రెండు జాతీయ రహదారులు అనుసంధానమయ్యేలా ఔటర్ రింగు రోడ్డు ఉండాలని, ఔటర్ నుంచి మెగా జౌళి పార్కుకు కనెక్టివిటీ ఉండాలని సూచించారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, డంపింగ్‌యార్డు తదితర అంశాలపై తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ వరంగల్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా), ఇతర ప్రభుత్వ శాఖలు చేపట్టనున్న అభివృద్ధి పనుల కోసం అధికారులు రూ.6115 కోట్లతో ప్రతిపాదనలు సమర్పించగా.. ఆ నిధులను విడతలవారీగా విడుదల చేస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

# అంజన్న సన్నిధిలో పవన్‌కల్యాణ్

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ శనివారం తెలంగాణ రాష్ట్రం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, దేవాలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. తలకి కండువా చుట్టి స్వాగతించారు. ఆయన గర్భగుడిలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాల్ని అందజేశారు. అరగంటకుపైగా ఆయన ఆలయంలో ఉన్నారు. గతంలో ఆయన ఈ ఆలయానికి పలుమార్లు వచ్చారు. జనసేన పార్టీ ఆవిర్భావం సమయంలో, మధ్యలో ఒక సారి వచ్చి దర్శనం చేసుకున్నారు. ఆయన ప్రచార రథమైన వారాహి వాహనానికి ఇక్కడే పూజ చేయించారు. ఆలయ అభివృద్ధికి తగిన సహకారం అందించాలని ఈవో చంద్రశేఖర్ ఆయన్ను కోరారు. ముఖ్యంగా ఇక్కడ గదుల కొరత తీవ్రంగా ఉందని వంద గదులతో కూడిన వసతి గృహాన్ని నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి నిధులు మంజూరు చేయించాలని వినతి పత్రం అందించారు. అంజన్న చిత్రపటాన్ని ఇచ్చి సత్కరించారు. చిరంజీవి అనే స్థానిక వ్యాపారి 9 కిలోల ఇత్తడి ఆంజనేయస్వామి ప్రతిమని ఆయనకు బహూకరించారు. పవన్ కల్యాణ్‌కు దారి పొడవునా అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఆలయం వెలుపల పెద్ద సంఖ్యలో గుమిగూడిన అభిమానులకు అభివాదం చేస్తూ ఆయన హైదరాబాద్‌కు తిరిగి వెళ్లారు.

# జయహో జగజ్జేత



అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

ఏడు నెలల కిందే వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఎదురైన పరాభవం గుర్తొస్తుంటే బాధ రెట్టింపవుతోంది. టీవీల ముందు కూర్చున్న ప్రతి భారత అభిమానీ పరాభవానికి సిద్ధమైపోయాడు. నీళ్లు నిండిన కళ్లతో, బరువెక్కిన హృదయంతో! ఒక్కరంటే ఒక్కరైనా రోహిత్‌సేన కప్పు గెలుస్తుందని ఊహించి ఉండరు! ఎందుకంటే ఫైనల్లో గెలవడానికి దక్షిణాఫ్రికా చేయాల్సింది 24 బంతుల్లో 26 పరుగులే. అలాంటి స్థితిలో ఓ జట్టు ఓడిపోతుందని ఎవరైనా కలలోనైనా అనుకుంటారా! కానీ అద్భుతమే జరిగింది. ఓటమి కోరల్లో నుంచి నమ్మశక్యం కాని రీతిలో పుంజుకున్న టీమ్‌ఇండియా.. దక్షిణాఫ్రికా నుంచి విజయాన్ని లాగేసుకుంది. నరాలు తెగే ఉత్కంఠ మధ్య ముగిసిన పోరులో 7 పరుగుల తేడాతో గెలిచి దేశాన్ని సంబరాల్లో ముంచెత్తింది. రెండొందల పరుగులు చేయొచ్చనుకున్న పిచ్‌పై మొదట భారత్ 7 వికెట్లకు 176 పరుగులే చేసింది. కోహ్లి (76), అక్షర్ (47) రాణించారు. ఛేదనలో హార్దిక్ (3/20), బుమ్రా (2/18), అర్ష్‌దీప్ (2/20) సూపర్ బౌలింగ్‌కు దక్షిణాఫ్రికా 8 వికెట్లకు 169 పరుగులే చేయగలిగింది. మ్యాచ్ మలుపు తిరిగిన తీరు నభూతో..!151/4. ఛేదనలో 16 ఓవర్లకు దక్షిణాఫ్రికా స్కోరిది. ఒకవైపు విధ్వంసక షాట్లతో యథేచ్ఛగా విరుచుకుపడుతున్న క్లాసెన్. మరోవైపు ఆత్మవిశ్వాసం సన్నగిల్లిన బౌలర్లు. డీలాపడ్డ ఫీల్డర్లు. వాళ్ల శరీర భాషలో అది స్పష్టం. కానీ చచ్చిపోయిన భారత్ ఆశలకు హార్దిక్ జీవం పోశాడు. 17వ ఓవర్లో ప్రమాదకర క్లాసెన్ (52)ను ఔట్ చేయడమే కాకుండా.. 4 పరుగులే ఇచ్చాడు. టీవీలు కట్టేద్దామని అభిమానులు చేతుల్లోకి తీసుకున్న రిమోట్లన్నీ యథాస్థానాల్లోకి వెళ్లిపోయాయి. అప్పుడొచ్చాడు ఆపద్బాంధవుడు బుమ్రా. తన ఆఖరి ఓవర్లో అదరహో అనిపించాడు. మిణుకు మిణుకుమంటున్న టీమ్‌ఇండియా ఆశలకు రెక్కలు తొడుగుతూ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఓవర్లో రెండు పరుగులే ఇచ్చి యాన్సెన్‌ను ఔట్ చేసి తనకూ అవకాశముందని భారత్‌కు బలమైన నమ్మకం కలిగించాడు. ఒక్కసారిగా ఉత్కంఠ పెరిగిపోయింది. ఆ తర్వాత బాధ్యత అర్ష్‌దీప్ (19వ ఓవర్) తీసుకున్నాడు. బుమ్రా నుంచి స్ఫూర్తి పొందాడో, ఎలాగైనా దేశాన్ని గెలిపించాలని సంకల్పించుకున్నాడో.. శక్తులన్నీ కూడదీసుకుంటూ అత్యంత కట్టుదిట్టంగా, బ్యాటర్‌కు కాస్తయినా స్వేచ్ఛ ఇవ్వకుండా బంతులేశాడు. 0, 0, 1, 2, 1, 0.. ఇదీ అతడి వండర్ ఓవర్! ఒక్కసారిగా భారత్ ఫేవరెట్‌గా మారిపోయింది. ఉత్కంఠ ఊపేస్తుండగా భారాన్నంతా మోస్తూ, ఒత్తిడిని జయిస్తూ హార్దిక్ చిరకాలం గుర్తుండిపోయేలా బౌలింగ్ చేశాడు. ఇక్కడ సూర్య మరో హీరో. ఆఖరి ఓవర్ తొలి బంతికి అతడు అందుకున్న క్యాచ్‌కు మిల్లర్ నిష్క్రమించడంతో మ్యాచ్ భారత్ వైపు తిరిగింది. సిక్స్ వెళ్లడం ఖాయమనుకున్న బంతిని బౌండరీ లైన్ వద్ద అతడు కళ్లు చెదిరే రీతిలో అందుకున్న తీరు అభిమానుల స్మృతిపథంలో చాన్నాళ్లు ఉండిపోతుంది. హార్దిక్ తర్వాతి బౌంతికి బౌండరీ ఇవ్వగా.. మూడు, నాలుగు బంతులకు బైలు వచ్చాయి. హార్దిక్ వైడ్ వేసినా.. ఆ వెంటనే రబాడను ఔట్ చేయడంతో భారత్ విజయం ఖాయమైపోయింది. ఆఖరి బంతి పడగానే భారత ఆటగాళ్లు, అభిమానుల సంబరాలు మిన్నంటాయి.

క్లిష్ట సమయాల్లోనూ పోరాడి..: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

అసాధారణ విజయం సాధించిన భారత క్రికెట్ జట్టుకు నా హృదయపూర్వక అభినందనలు. ఓటమిని ఎప్పటికీ అంగీకరించని స్ఫూర్తితో క్లిష్ట సమయాల్లోనూ అత్యద్భుత నైపుణ్యంతో పోరాడి గెలిచిన జట్టు మీది. వెల్‌డన్ టీం ఇండియా.. మిమ్మల్ని చూసి గర్విస్తున్నాం.

"ఛాంపియన్స్. తమదైన శైలిలో భారత్ టీ20 ప్రపంచకప్‌ను స్వదేశానికి తీసుకురానుంది. భారత క్రికెట్ జట్టు పట్ల గర్వపడుతున్నాం. ఈ మ్యాచ్ చరిత్రాత్మకం. మన క్రికెటర్ల ప్రదర్శన పట్ల 140 కోట్లకు పైగా భారతీయులు గర్వపడుతున్నారు. వాళ్లు కేవలం ట్రోఫీ మాత్రమే కాదు కోట్లాది ప్రజల హృదయాలు గెలిచారు" – ప్రధాని మోదీ

అత్యద్భుత విజయం: రాహుల్ గాంధీ

టీ20 ప్రపంచకప్‌లో అత్యద్భుత విజయం సాధించిన భారత జట్టుకు అభినందనలు. టోర్నమెంట్ మొత్తం నిరాటంక విజయాలను సాధించారు. అద్భుత క్యాచ్ పట్టిన సూర్యకుమార్‌కు, స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందించిన రోహిత్‌శర్మకు నా అభినందనలు.

అక్షర విజేత NEWS

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత

ఆదివారం జూన్ 30,2024

హైదరాబాద్

## డి శ్రీనివాస్ మృతి పట్ల మాజీ శాసనసభాపతి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం తీవ్ర సంతాపం



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

కాంగ్రెస్ పార్టీ దిగ్గజం డి శ్రీనివాస్ మరణం పట్ల పలువురు తీవ్ర సంతాపం వక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ బండారి దత్తాత్రేయ, కాంగ్రెస్ సీనియర నాయకులు బీహెచ్ హనుమంతరావు. మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ శాసనసభవతి పోచారం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం బంజారాహిల్స్ లోని బీ శ్రీనివాస్ ఇంటికి వెళ్లి పార్థివ దేహం పై పూలమాలవేసి సంతాపం వ్యక్తం చేశారు. రాజకీయంలో పార్టీలు వేరైనప్పటికీ తాము అన్నదమ్ములుగా పనిచేస్తూ ఉమ్మడి నిజామాబాద్ అభివృద్ధికి కృషి చేసినట్లు డి శ్రీనివాస్ తో ఆయనకున్న స్నేహాన్ని పోచారం శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు

## సివిల్ రైస్ డే సందర్భంగా గ్రామ సభ.... -ఆర్ ఐ డి.శ్రీశైలం...



అక్షర విజేత,:మరికల్/ ధన్వాడ

పేట జిల్లా మరికల్ మండలం కేంద్రంలో ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల నిర్వహిస్తున్నటువంటి సివిల్ రైస్ డే,సందర్భంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఇట్టి గ్రామసభలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దండు శ్రీశైలం మండల ఏ ఎస్ ఐ శంకరయ్య. గ్రామ ప్రజలు ,యువకులు.పాల్గొన్నారు.ఇట్టి గ్రామసభలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మన మరికల్ గ్రామంలో గాని వివిధ గ్రామాలలో గాని హొటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి నిర్వహించరాదని కులం పేరు పెట్టి దూషించారాదని అన్ని కులాల వారు సమానంగా కలిసిమెలిసి ఉండాలని తెలియజేశారు. కులం పేరు పెట్టి మిమ్మల్ని ఎవరైనా దూషించినట్టయితే పోలీసు వారికి గాని రెవెన్యూ వారికి గాని సమాచారం ఇవ్వాలని అట్టి వారిపై చట్టారీత్యా చర్య తీసుకోబడును అని తెలియజేశారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి




అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని గద్వాల వర్కింగ్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ మీడియా రంగంలో పని చేస్తున్నారని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి వెంటనే ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంత్రి వర్గంలో చోటు కల్పించాలి.బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు




అక్షరవిజేత, దేవరకొండ టౌన్

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ని నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ఏర్పాటుచేసిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతమైన గిరిజన నియోజకవర్గంలో ఎక్కువగా ఎస్సీ, ఎస్టి,బీసీ,మైనారిటీ నిరుపేదలు ఎక్కువగా ఉండే నియోజకవర్గం గతం 30 సంవత్సరాల నుండి దేవరకొండ మారుమూల ప్రాంతం నియోజకవర్గం అయినా తెలంగాణ రాష్ట్రంలో దేవరకొండకు మంత్రి వర్గంలో చోటు కల్పించలేదు. నేనావత్ బాలు నాయక్ కు సామాన్య కార్యకర్త నుంచి జడ్పిటిసిగా, మార్కెట్ కమిటీ చైర్మన్గా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గా, జిల్లా పరిషత్ చైర్మన్గా, రెండోసారి అందరూ ప్రజల మధ్య భారీ మెజార్టీతో గెలిచి ప్రజల యొక్క అభిమానాన్ని పొందారు. ప్రజలకు చేరువై ఈ ప్రాంతంలో ఉన్నటువంటి పెండింగ్లో ఉన్నటువంటి నక్కలగండి ప్రజెంట్, ఎస్ఎల్బీసీ, మహిళా డిగ్రీ కళాశాల, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజ్ మరియు కల్వకుర్తి ఎత్తిపోతల, డిండి ప్రాజెక్టు అభివృద్ధి ద్వారా,లింక్ కెనాల్ ద్వారా, చాలా చెరువులు కుంటలు నిండి గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలకు సాగునీరు అందే అవకాశం ఉంటుంది. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం భీమనపల్లి చెరువు మినీ ట్యాంక్ బండ్లుగా, ఏర్పాటు నూతన ఆర్టీవో ఆఫీస్ ఏర్పాటు అభివృద్ధికి నోచుకొని విషయాలు చాలా ఉన్నాయి. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అభివృద్ధి ప్రదాత ప్రజల మనిషి, నిరంతరం ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తిత్వం కలిగిన మనుషి,ప్రగాఢంగా ఉన్న వ్యక్తికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి వర్గంలో చోటు కల్పించి మారుమూల ప్రాంతమైన దేవకొండను అభివృద్ధి పథంలో నడిపించుటకు దేవరకొండ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లోటి భాస్కరాచారి, రిటైడు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అంకం చంద్రమౌళి, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణమాచారి,సయ్యద్ అజ్మతుల్ల (పాషా భాయ్),ముసిని సత్యం,బాబు రాం నాయక్ , ముదిరాజ్ పట్టణ అధ్యక్షులు తూటుపల్లి శ్రీను, గౌరోజు బ్రహ్మాచారి,వనం బుచ్చయ్య,వనం శ్రీనివాసులు,గిరి ,పున్న మల్లేష్,ముసిని వీరయ్య, బీసీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు.శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ మాట్లాడుతూ, జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం వారం రోజుల్లో పూర్తి చేసి ఆన్ లైన్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీవో రామచందర్, అన్ని మండలాల తహసీల్దారులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి మాజీ అధ్యక్షుడు డి.శ్రీనివాస్ కి నివాళులు అర్పించిన....

**- జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ...**

**- మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్....**



అక్షర విజేత గద్వాల్ 29/

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ మరణం పట్ల జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ సంతాపం ప్రకటించారు...జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ,మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ధర్మపురి శ్రీనివాస్ చిత్రపటాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు...అనంతరం సరితమ్మ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా, తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ, కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానంలో ఆయన తన ప్రత్యేక ముద్రను చాటుకున్నారని గుర్తుచేసుకున్నారు..డీఎస్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సరితమ్మ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు...

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మధుసూదన్ బాబు, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, కౌన్సిలర్లు కబీర్ దాస్ అనిత నర్సింహులు,నరహరి గౌడ్, టి.శ్రీనివాసులు,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, అమరావాయి కృష్ణారెడ్డి, మల శ్రీనివాసులు,నాగేంద్ర యాదవ్,కొత్త గణేష్,డి.ఆర్.శ్రీధర్,మ్యడం రామకృష్ణ,పరుశ వివిధ గ్రామాల,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం డీఈవో ఇందిరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మురళి, శ్రీనివాసులు, వెంకటేష్, పురేందర్, బాబన్నా, జాన్,రమేష్, రవిప్రకాష్, కిరణ్, చుక్క సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారలకు ఇబ్బంది కలిగిస్తున్న పశువులు



అక్షర విజేత గద్వాల్ జూన్ 29/

జిల్లా కేంద్రంలోని వాహనదారులకు, రోడ్లపై నడిచే పాదాచారాలకు పశువుల నుండి పెద్ద సమస్యగా మారిందని వ్యాపోతున్నారు. పశువులు పదుల సంఖ్యలో రోడ్లపై తిరుగుతూ ఒక్కసారి వాహనాల మీదకు, నడిచే పాదచరల మీదకు దూసుకొస్తూ ప్రమాదాలు గురయ్యే విధంగా సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ సంఘటనలతో వాహనదారులు పాదాచార్యులు రోడ్లపై నడవాలంటే, వాహనం నడపాలంటే భయాందోళనకు గురవుతున్నారు. ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

విజేత

ఆదివారం జూన్ 30,2024

అక్షర విజేత NEWS

నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE ENABLE NOTIFICATION




## కొండగట్టుకు వెళ్తున్న పవన్ కళ్యాణ్‌కు గజ మాలతో స్వాగతం







అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి వద్ద జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఘనంగా గజమాలతో సన్మానించారు.అనంతరం అభిమానులకు అభివాదం చేసుకుంటూ కొండగట్టుకు బయలుదేరారు.

## బిగ్ బాస్ 7 సీజన్ విన్నర్ పల్లవి ప్రశాంత్ తో అనిల్ మొగిలి



అక్షర విజేత గజ్వేల్
వరల్డ్ బిగ్గెస్ట్ రియాల్టీ షో బిగ్ బాస్ సీజన్ సెవెన్ టైటిల్ విన్నర్, పల్లవి ప్రశాంత్ ను వారి స్వగృహం కోల్గుర్ లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన అనిల్ మొగిలిఈ సందర్భంగా అనిల్ మొగిలి మాట్లాడుతూ, గజ్వేల్ నియోజకవర్గం నుండి సాదరణ వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగి , ఆసామాన్య రీతిలో శ్రమించి కళా రంగంపై ఉన్న మక్కువతో ఉన్నత శిఖరాలు అధిరోహించిన పల్లవి ప్రశాంత్ కి అభినందనలు తెలిపారు.ఇకపై భవిష్యత్తులో గజ్వేల్ కళాకారులు అందరు కూడా ఎదిగే విధంగా తమ వంతు ప్రోత్సాహం ఉంటుందని పల్లవి ప్రశాంత్ తెలియజేశారు.
పల్లవి ప్రశాంత్ చాలా సౌమ్యుడు కల్మషం లేని వ్యక్తి ఎదిగే కొద్ది ఒదిగి ఉండే స్వభావం కలవాడు అని బయట ఎంతో మంది ప్రశాంత్ గురించి రకరకాలుగా మాట్లాడిన వారి యొక్క వ్యక్తిత్వం ఎంత గొప్పది అన్నది కలిసి మాట్లాడితే తెలుస్తుంది అని, అనిల్ మొగిలి అన్నారు.ఈ కార్యక్రమంలో సినీ దర్శకులు మహేష్ తేజ్ , శ్రీకాంత్ బూరుగుపల్లి, రమేష్, సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు..



## సాక్షి దినపత్రిక కథనాన్ని ఖండిస్తున్నాం....

### - గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు...



అక్షర విజేత గద్వాల్
పదవుల వేలం పాట పేరుతో... శనివారం సాక్షి దినపత్రికలో గద్వాల ఎడిషన్ లో ప్రచురితమైన ఓడివర్చిన కథనాన్ని గద్వాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు..
గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి 1.75 కోట్ల రూపాయలు తీసుకున్నట్లు వచ్చిన వార్త కేవలం ప్రత్యర్థులు, ఆయా పార్టీ నాయకుల మెప్పు కోసం రాసిన వార్త గా అభివర్ణిస్తున్నాం....
రాష్ట్ర అధికార కాంగ్రెస్ పార్టీ విధాన నిర్ణయం, కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆలోచన మేరకు, నామినేట్ పదవులను భర్తీ చేయాల్సి ఉంటుందని, అంతేకాక ఆయా కమిటీలు, కార్యవర్గలకు సామజిక సమతౌల్యతను పాటించాల్సి ఉంటుందని గద్వాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తేల్చి చెప్పారు...
గద్వాల కాంగ్రెస్ పార్టీ అది నాయకత్వంపై కొంతమంది గిట్టని వారు చేస్తున్న దుష్ ప్రచారాని,అవాకులు,చావాకులుగా మార్చి ఒక అబద్దపు కథనాన్ని పత్రికలే వ్రాయటం,సాక్షి లాంటి విశ్వసనీయమైన దినపత్రికకు తగదని హితవు పలికారు... భవిష్యత్తులో ఇలాంటి ఓడివర్చిన కథనాలను ప్రచురిస్తే సంబంధిత బాధ్యులపై చట్టపరమైన లీగల్ చర్యలకు పునుకుంటామని హెచ్చరించారు...కాంగ్రెస్ పార్టీ సముద్రం వంటిదని భిన్న అభిప్రాయాలకు స్థానం ఉంటుందని,పార్టీ అని శాఖలోను అంతర్గత ప్రజాస్వామ్యం ఉంటుందని, ఆ మేరకు పార్టీ జరిపిన చర్చలను చిలుకలు,పలుకులు గా చిత్రీకరిస్తూ వార్తగా మలచడం మనుకోవాలని సాక్షి దినపత్రికకు విజ్ఞప్తి చేస్తున్నాం...మా ఖండానను మరోమారు కోరుతున్నాము...గతంలో కుడా అనేక తప్పుడు కథనాలను ప్రచురించి గద్వాల కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టాన్ని కాలుగజేసిన సంగతిని కుడా మరోమారు గుర్తు చేస్తున్నాం...ఈ పరంపరను ఇంకముందు కొనసాగించ కుండా ఉంటారని గద్వాల కాంగ్రెస్ పార్టీ తరపున ఆశభవన్ని వ్యక్తం చేస్తున్నాంఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ గంజిపేట్ శంకర్, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, గట్టు కృష్ణమూర్తి, అమరావాయి కృష్ణారెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, మాల శ్రీనివాసులు, గట్టు సత్యనారాయణ, చింతలకుంట గోవర్దన్,జంగం శేఖరయ్య,కొత్త గణేష్ తదితరులు ఉన్నారు..

## జూలై 1 నుండి కొత్త చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలి

### జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు





అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి
జూలై 1 నుండి అమల్లోకి వచ్చే కొత్త చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసే క్రమంలో స్టేషన్ ల ఎస్ హెచ్ ఓ లు,స్టేషన్ రిటర్లు,సీసీటీఎన్ఎస్ రైటర్స్ కొత్త చట్టాల ఎస్ఓపీ నీ అనుసరించి కేసులు నమోదు చేయ్యడం, ఇన్వెస్టిగేషన్ చేయడం, సాక్ష్యాలను సేకరించి కోర్టు లలో చార్జీ షీట్ వేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ,స్టేషన్ రైటర్స్ ను ఆదేశించారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లో ఉన్న ఎస్సై లకు, ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో పని చేస్తున్న రైటర్స్ కు,సీసీటీఎన్ఎస్ రైటర్స్ కు డిఎస్పీ సత్యనారాయణ ఆద్వర్యంలో నూతన చట్టాల అమల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సేకరించాల్సి సాక్ష్యాలు తదితర అంశాల గురించి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు . జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు జూలై 1 వ తేది కొత్త చట్టాలను అనుసరించి కేసులు నమోదు చెయడం, సాక్ష్యాలను సేకరించడం, కోర్టులలో చార్జీ షీట్ వేసే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తల పై పలు సూచనలు చేశారు.
ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జులై 1 నుండి కొత్త చట్టాలను అనుసరించి కేసులు నమోదు చెయ్యాలని, కొత్త చట్టాల ఎస్ ఓ పి నీ అనుసరించి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, ఇతర సాక్ష్యాధారాలను పకడ్బందీగా సేకరించి కోర్టు లలో చార్జీ షీట్ వేయడం ద్వారా నేరస్థులకు శిక్షలు పడే శాతాన్ని పెంచాలని అధికారులకు, రైటర్స్ కు సూచించారు. కొత్త చట్టాలను అనుసరించి ఆయా సెక్షన్ ల ద్వారా కేసులు నమోదు చేసే క్రమం లో, సాక్ష్యాధారాలను సేకరించే క్రమంలో ఏలాంటి సందేశాలను ఉన్నతాధికారులను ఫోన్ లో సంప్రదించి వారి సలహాలు,సూచనలు తీసుకోవాలని ఆదేశించారు. పకడ్బందీగా సాక్ష్యాధారాలను సేకరించి, విచారణ చేపట్టి కోర్టు లోచార్జీ షీట్ నమోదు చెయడం ద్వారనే నేరస్థులకు శిక్షలు పడే శాతాన్ని పెంచవచ్చని ఆ దిశగా కృషి చేయలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో సుమ్మన్స్ ను ప్రాపర్ గా సర్వ్ చెయ్యాలని, ఎప్పటికప్పుడు ఆయా కేసులకు సంబంధించిన సీసీ (కోర్టు కేలండర్) నంబర్స్ పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గద్వాల్, శాంతి నగర్ సీఐ లు భీమ్ కుమార్, రత్నం, ఎస్బి ఇన్స్పెక్టర్ జంములప్ప, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై, వివిధ విభాగాల ఎస్సై లు పోలీస్ స్టేషన్ ల రైటర్స్, సీసీటీఎన్ ఎస్ రైటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే జీఎస్సార్ పరామర్శ

### ఆపదొస్తే అన్ని విధాల ఆదుకుంటానని మృతుల కుటుంబీకులకు భరోసా



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని బంగ్లాపల్లి గ్రామానికి చెందిన గోనెల అశోక్ కుమార్తె వర్ష మరియు అదే గ్రామానికి చెందిన అనుముల మోహన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి..ఓదార్చారు. మృతిచెందిన వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. మృతుల కుటుంబాలకు ఏ ఆపదొచ్చిన..కష్ట కాలంలో వారి కుటుంబాలకు అండగా ఉండి..ఆదుకుంటానని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే జీఎస్సార్ పరామర్శతో మృతుల కుటుంబాలకు ఎంతో మనోధైర్యం కలిగిందని గ్రామస్తులు తెలుపడం గమనార్హం. ఎమ్మెల్యే గండ్ర వెంట కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, నల్లాల లింగారెడ్డి, మంద సుధాకర్, ఎండి రఫీ, నీరటి మహేందర్, కరాబు యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంతబజారు వ్యాపార సముదాయ నిర్యాణంకై భూమి పూజా చేసిన...



అక్షర విజేత గద్వాల్ జూన్ 29/
జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ...
గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలోని సంత బజారులో నాబార్డ్ నిధుల నుంచి 15 లక్షల రూపాయల వ్యయంతో వ్యాపార సముదాయ షెడ్ల నిర్మాణకై జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ శనివారం భూమి పూజా చేశారు.. అంతకుముందు స్వయంభూ శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు..
అనంతరం సరితమ్మ మాట్లాడుతూ మండల కేంద్రంలో సంత బజారులో క్రయవిక్రయాలకు అనువుగా ఉండేందుకు గాను 15 లక్షల నాబార్డ్ నిధుల నుంచి మల్దకల్ మండల కేంద్రానికి షెడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మరింత అభివృద్ధి కోసం నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తామని సరితమ్మ అన్నారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, మధుసూదన్ బాబు,అల్వాల రాజశేఖర్ రెడ్డి,బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి, పెదొడ్డి రామకృష్ణ,శేషంపల్లి నర్సింహులు,మల్లెందొడ్డి మద్దిలేట్టి, సిక్కిల మల్దకల్,రాముడు,ఆంజనేయులు,ప్రకాశ్,ఎల్కూర్ తిమ్మప్ప, నర్సింహులు, మహబూబ్ తదితరులు ఉన్నారు...



## పాంబండలో నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహానికి 25 వేలువిరాళం అందజేసిన సంఘ సేవకులు!!

### జెడ్పిటిసిపబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత, శివంపేట.
శివంపేట్ మండల కేంద్రంలోనిపంబండ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహానికి, ప్రముఖ సంఘ సేవకులు, మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యులు, శివంపేట్ మండల్ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, వారి సొంత నిధుల నుండి 25,000 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో,శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్ , పంబండ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, యాదగిరి ,కృష్ణ ,సత్తయ్య, మానేయ, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## చెరువులను తోడేస్తున్నగుంటనక్కలు.

### చోద్యం చూస్తున్న అధికారులు

### దరఖాస్తులు అందజేసిన కాంగ్రెస్ కార్యకర్తలు.








అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో మల్లే చెరువు శిఖం లో రైతుల పేరు మీద అక్రమార్కులు రైతుల పేరు చెప్పుకొని అక్రమ దందా నిర్వహిస్తున్నారని ఎన్ని దరఖాస్తులు ఇచ్చిన నిలువరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరించడం జరుగుతుందని అంటున్నారు. జరిగిందంతా జరిగిపోయే వరకు చూస్తూ ఎవరు మాకు ఇన్ఫోర్మ్ చేయలేదని అనడం అధికారులు అనడం అనడం ఎంతవరకు సమంజసం? ఇలా రైతుల పాలిట యమపాషాలుగా తయారవుతున్న రెవెన్యూ ఇలా భూ వివాదం జరిగినందుకే లక్ష్మాపూర్ లో ఇలాంటి చిన్న చిన్న తప్పిదాల వల్లనే ప్రాణం తీశారు. కానీ వీటన్నింటినీ అరికట్టే బాధ్యత రెవెన్యూ అధికారులు కాదా ?డబ్బులు ఇస్తే ఏ పనైనా ఇట్టే చక్కబెడతారు కానీ కళ్ళ ముందు జరిగే ఇలాంటి దృశ్యాలు ఎన్నో ఆపడం ఎప్పుడో?

## బాన్సువాడ మండలం పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న మండల స్థాయి అధికారులను సన్మానించిన బాన్సువాడ ఎంపిపి శ్రీమతి దొడ్ల నీరజా వెంకట్ రాంరెడ్డి .



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
బాన్సువాడ మండలం పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులకు శనివారం నాడు బాన్సువాడ మండల పరిషత్ కార్యాలయంలో బాన్సువాడ ఎంపిపి శ్రీమతి దొడ్ల నీరజా వెంకట్ రాంరెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారినీ శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ...... నేను పదవి బాధ్యతలు చేపట్టిన నాటినుండి ఈరోజు వరకు నా విధినిర్వహణలో భాగంగా సహకరించి బాన్సువాడ మండలం పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరు న ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మీ అందరి సహాయ సహకారాలతో, మనందరి సమిష్టి కృషితో బాన్సువాడ మండలం పరిధిలో వివిధ విభాగాలలో అత్యధికంగా 23 ఉత్తమ జాతీయ అవార్డులు రావడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండలం ఎంపిడిఓ బషీరుద్దీన్ ఎంపిఓ సత్యనారాయణ రెడ్డి , స్థానిక ఎంపీటీసీలు, మండలం పరిధిలోని పంచాయితీ కార్యదర్శులు, మండలం పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, మండల కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామీ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ డివిజన్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయంలో సమావేశం.

**అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో వాహనాలపై తరలించే మద్యాన్ని పట్టుకొన స్వాధీనం.**

**దొరికిన మద్యాన్ని ఎక్సైజ్ కార్యాలయం వద్ద కమిషనర్ ముందు ధ్వంసం చేశారు.**

**మద్య విలువ సుమారు నాలుగు లక్షల రూపాయలు ఉంటుందని అంచన.**



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో మెదక్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీ చేసి, గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో దొరికిన మద్యం ను మెదక్ అసిస్టెంట్ కమిషనర్ సమక్షంలో రామాయంపేట ఎక్సైజ్ కార్యాలయంలో సుమారుగా మూడు లక్షల విలువైన మద్యం సీసాలను ఎక్సైజ్ సిబ్బంది ధ్వంసం చేశారు. ఎక్సైజ్ శాఖలో జులై 1 నుండి రాష్ట్రంలో నూతన చట్టాలను, అమల్లోకి తీసుకురావడం జరుగుతుందని అందుకోసం శనివారం రామాయంపేట ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో ఆయన నూతన చట్టాలపై ఎక్సైజ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎక్సైజ్ సీఐ రాణి, ఎక్సైజ్ ఎస్ఐ. విజయ్ సిద్ధార్థ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుకునూరు పల్లి పాఠశాల విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ




అక్షర విజేతకొండపాక
కుకునూరు పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం డిక్షనరీలను పంపిణీ చేశారు. 150 నంది విద్యార్థులకు డిక్షనరీలను అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శ్టీ.లక్ష్మణ్ , కోశాధికారి దుర్గాప్రసాద్, కార్యదర్శి మధుసూదన్, ఐటీ నిపుణులు రాజ్ కిరణ్, పాఠశాలప్రధానోపాధ్యాయులు బచ్చలి సత్తయ్య తాజా మాజీ సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికి వెళ్లే దారి లేక నిరుపేద కుటుంబం తీవ్ర ఇబ్బందులు



అక్షర విజేత. రామయంపేట
ఇంటికి వెళ్లే దారి లేక నిరుపేద కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది, అధికారుల చుట్టూ తిరిగిన దారి ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఏరుకుంటున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం శివాయిపల్లి గ్రామానికి చెందిన సత్యమ్మ కుటుంబ సభ్యులు గత 30 సంవత్సరాలు క్రితం ఇంటి నిర్మాణం చేపట్టుకున్నారు. అయితే గ్రామపంచాయతీ కార్యాలయం నూతన భవన నిర్మాణం పక్క నుండి వారికి రహదారి ఉండేది. అయితే గ్రామానికి చెందిన గొల్ల మల్లయ్య, గొల్ల ఎల్లయ్య అనే ఇద్దరు వ్యక్తులు తమ ఇంటికి వెళ్లే రహదారిని మూసివేసి గోడ నిర్మించారు. దీంతో ఇంటి కి వెళ్లే దారి లేక ఇంటి చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో పాటు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తుంది. గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్న రహదారిని తిరిగి ఏర్పాటు చేయాలని నిర్మించిన గోడను తొలగించాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం,శంకుస్థాపనలు.

### మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.



అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ మండలంలోని పలు అభివృద్ధి పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను పేదింటి ఆడపడుచులకు అందజేశారు. కళ్యాణ లక్ష్మి పథకం ఆడపడుచులకు ఓ వరం అన్నారు. మండలంలోని ఎంపీపీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. గ్రీన్ బండల్ హనుమాన్ దేవాలయం నిర్మాణం కోసం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మెదక్ పట్టణం కోలిగడ్డకు చెందిన కౌన్సిలర్ ప్రవీణ్ నేతృత్వంలో యువకులు ఎమ్మెల్యే రోహిత్ రావుకు ఆహ్వాన పత్రం అందజేశారు. చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన ప్రాథమిక సహకార సంఘం ప్రారంభించడం తర్వాత చైర్మన్ అంజిరెడ్డిని ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ప్రతి రైతుకు సబ్సిడీ కింద విత్తనాలు అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



విజేత
ఆదివారం జూన్ 30,2024






## వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం





అక్షర విజేత సిద్దిపేట
వనమహోత్సవం కార్యక్రమం ద్వారా జిల్లాలో 15 లక్షల మొక్కలను నాటాలని రాష్ట్ర పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ స్పెషల్ సెక్రటరీ సఫీయుల్లా ఖాన్ ఐఎఫ్ఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జిల్లాలోని గజ్వేల్ మండలంలోని దాచారంలో అవెన్యూ ప్లాంటేషన్, నర్సరీ, పల్లె ప్రకృతి వనం, దిలాల్పూర్ గ్రామంలో నర్సరీ పల్లె ప్రకృతి వనం, చేర్యాల మండలంలోని వీరన్నపేట కొత్తదమ్మాటలలో మ్యాంగో ఫిటింగ్, కోకోనట్ బండ్ ప్లాంటేషన్, సిద్దిపేట రూరల్ మండలంలోని చిన్న గుండవెల్లి, తోర్నాల గ్రామాలలో హార్టికల్చర్ ప్లాంటేషన్, నర్సరీ, పల్లె ప్రకృతవనం, వన మహోత్సవ నిర్వహించబోయే సైట్ ను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు మరియు ఎంపీడీవోలు, ఎంపీఓలతో సమావేశం నిర్వహించి ఈ సంవత్సరంలో వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవం కార్యక్రమం ద్వారా జిల్లాలో ఈ సంవత్సరం 15 లక్షల మొక్కలు నాటుటకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని ఇప్పటికే 1 లక్ష 50 వేల మొక్కలు రావటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ స్పెషల్ కమిషనర్ షఫీ ఉల్లాఖాన్ మాట్లాడుతూ మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించడంతోపాటు సిద్దిపేట జిల్లా అన్ని రంగాలలో రాష్ట్రానికి రోల్ మోడల్ గా నిలిచిందని అన్నారు. ఇందుకు అందరికీ అభినందనలు తెలియజేశారు. మొక్కలు కార్బన్డయాక్సైడ్ ని స్వీకరించి ఆక్సిజన్ ని అందిస్తాయని మొక్కలను నాటి వాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు అని అన్నారు. ఈసారి వన మహోత్సవం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లాకు నిర్దేశించిన 15 లక్షల మొక్కలను ప్రణాళిక ప్రకారం అవెన్యూ, బండ్, హోమ్, ఇనిస్ట్యూషనల్, కమ్యూనిటీ, హార్టికల్చర్ ప్లాంటేషన్ చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో స్యాచురేషన్ పద్ధతిలో అవకాశం ఉన్న అన్ని ప్రాంతాల్లో మొక్కలను నాటాలని అన్నారు. ప్రతి ఒక్క అధికారి ఒక్కొక్క గ్రామాన్ని దత్తత తీసుకొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. సిద్దిపేటలో చాలా గ్రామాలు మొక్కలతో అందంగా కనిపిస్తున్నాయని అన్ని గ్రామాల ప్రారంభ ప్రాంతంలో అందమైన మొక్కలను నాటాలని అన్నారు. నాటిన ప్రతి మొక్క వృక్షంగా ఎదిగేలా పర్యవేక్షించాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కకు జియో టాకింగ్ చేయాలని అన్నారు. గతంలో నాటి ఏపుగా పెరిగిన మొక్కలు కరెంటు స్తంభాల వైర్లకు తగలకూడదని కట్ చేయడం బాధాకరమైన విషయమని ఇక ముందు ఇలాంటివి జరగకుండా మరియు రోడ్డు వెడల్పు, సీసీ రోడ్ల నిర్మాణం వలన మొక్కలను తొలగించే అవకాశం లేకుండా ముందస్తుగా ఆలోచించి మొక్కలను నాటాలని అన్నారు. హార్టికల్చర్ మొక్కలను నాటేందుకు ప్రాధాన్యతను ఇవ్వాలని, సీసీ రోడ్ల నిర్మాణం వలన మొక్కలను తొలగించే అవకాశం లేకుండా ముందస్తుగా ఆలోచించి మొక్కలను నాటాలని అన్నారు. హార్టికల్చర్ మొక్కలను నాటేందుకు ప్రాధాన్యతను ఇవ్వాలని, అగ్రికల్చర్ ల్యాండ్లలో కూడా అంతర్ పంటగా నాటాలని అన్నారు. జూలై మొదటి వారంలో ప్రజా ప్రతినిధుల సమక్షంలో వన సంవత్సరం కార్యక్రమాన్ని నిర్వహించి ఎంపిక చేసిన గ్రామాలలో మొక్కలను నాటాలని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కార్యక్రమం ద్వారా మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యం ప్రకారం త్వరగా మొక్కలు నాటుటకు గుంతలు తీయడం పూర్తి చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, జెడ్పి సీఈఓ రమేష్, డిపిఓ దేవకీదేవి, అడిషనల్ డిఆర్డిఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దున్నపోతుకు వినతిపత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు.

### మెదక్ జిల్లా డీఈఓ పనితీరు దున్నపోతు ప్రవర్తనలా ఉంది - ఎబివిపి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ శశికాంత్.



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామయంపేట మండలం లో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు డిఈఓ ని విన్నవించుకున్న చరవాణిల ద్వారా సమాచారం ఇచ్చిన ఎలాంటి స్పందన లేకుండా పోయింది విద్యా సంవత్సరం మొదలైన 20 రోజుల నుండి ఒక ప్రభుత్వ పాఠశాలను కూడా సందర్శించి సరైన సదుపాయాలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు అలాగే ప్రైవేటు పాఠశాలలలో అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాలను విక్రయిస్తున్న ఇప్పటివరకు ఒక్క యాజమాన్యం మీద కూడా చర్యలు తీసుకోలేదు ఈరోజు జిల్లా విద్యాధికారి బాధ్యతలో కూర్చొని విద్యారంగానికి సంబంధించిన ఎలాంటి విషయం పట్టించుకోకుండా ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముగాస్తున్నాడు కాబట్టి అతని యొక్క ప్రవర్తన తీరు అతని యొక్క పనితీరు దున్నపోతుల దున్నపోతు మీద వర్షం పడ్డట్టుగా ఉన్నది కాబట్టి ఏబీవీపీ దీన్ని తీవ్రంగా ఖండిస్తూ శనివారం దున్నపోతుకు వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేయడం జరుగుతుంది ఈరోజు ప్రభుత్వం మెగా డీఎస్సీ అని చెప్పి కేవలం 11 వేల పోస్టుల భర్తీకి నాంది పలికి మిగతా ఖాళీగా ఉన్న పోస్టులను మరిచిపోయి మా వల్లే ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యమైందని ప్రగల్బాలు పలుకుతుంది దీనిని ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది ఎందుకంటే గతంలో ఉన్న ప్రభుత్వాన్ని ప్రశ్నించిన రేవంత్ సర్కార్ ఈరోజు వారి అడుగుజాడల్లో నడుస్తూ ఆ రకంగానే పరిపాలనను కొనసాగిస్తుంది కాబట్టి దీనిని ఉపసంహరించుకొని డీఎస్సీ పేరుతో పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలు ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను రక్తమును జలగల్లా పీడిస్తున్న విద్యాధికారుల చీమకుట్టినట్టుగా కూడా ప్రవర్తించడం లేదు కాబట్టి ఇప్పటికైనా సోయిలోకి వచ్చి ప్రైవేటు పాఠశాలలో జరుగుతున్న పుస్తకాల అమ్మకాన్ని ఆపివేయాలి ప్రతి యాజమాన్యం ఫీ స్ట్రక్చర్ను మెయింటైన్ చేసే విధంగా ఆదేశాలు అందజేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది లేనిచో ఇలాంటి శాంతియుతంగా కాకుండా ఆందోళన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించే విధంగా కార్యచరణ చేపడతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ ఏబీవీపీ నాయకులు సంపత్ నగర సంయుక్త కార్యదర్శి ప్రణయ్ భరత్ అరవింద్ ప్రసాద్ దుర్గా ప్రసాద్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ రాహుల్ రాజ్ ని కలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ ప్రతినిధులు.



అక్షర విజేత.రామయంపేట
జులై 3 వ తేదీన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ చైర్మన్ అజయ్ మిశ్రా మాజీ ఐ.ఏ.ఎస్ మెదక్ జిల్లా మేనేజ్మెంట్ సభ్యులను కలిసి శాఖ సేవా కార్యక్రమాలను, నిర్వహణను నూతన కలెక్టరేట్ కాంప్లెక్స్ లో మెదక్ శాఖకు కేటాయించిన రూమ్ విషయంలో రాహుల్ రాజు గారిని కలిసి కార్యక్రమాల నిర్వహణకు సహకరించవలసిందిగా కోరుతూ సమావేశం నిర్వహించడానికి సమావేశ మందిరాన్ని కేటాయించవలసిందిగా కోరడం జరిగింది మరియు మెదక్ శాఖ చేస్తున్న కార్యక్రమాలను వివరించి భవిష్యత్తులో రక్త నిధి కేంద్రమును అలాగే వృద్ధులకు సేవాశ్రమాన్ని నిర్వహించడానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించడానికి కలెక్టర్ గారితో వివరించడానికి రానున్నారు. ఈ సందర్భంగా మెదక్ శాఖ ప్రతినిధులు కలెక్టర్ గారిని కలిసి వివరించడం జరిగింది. మర్యాదపూర్వకంగా ఈ సమావేశానికి రావలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ శాఖ అధ్యక్షులు లైన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర శాఖ బాధ్యులు సింగం శ్రీనివాసరావు వైస్ చైర్మన్ పోడేండ్ల లక్ష్మణ్ యాదవ్, కోశాధికారి డి జి శ్రీనివాస్ శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి కలిసి ఆహ్వానించడం జరిగింది.

## అశోక్ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటాం.

### కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తా..

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో వ్యవసాయ పొలం వద్ద శుక్రవారం గ్రామ శివారులో వ్యవసాయ పొలం వివాదంలో అతి దారుణంగా హత్యకు గురైన రాగుల అశోక్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అశోక్ కుటుంబాన్ని శనివారం సాయంత్రం పరామర్శించారు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## పవన్ కళ్యాణ్ ను గజమాలతో సత్కరించిన సిద్దిపేట అభిమానులు



అక్షర విజేత సిద్దిపేట
శనివారం రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కొండగట్టు కు వెళుచున్న క్రమంలో తెలంగాణా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షులు. సిద్దిపేట నియోజకవర్గం జనసేన పార్టీ కో ఆర్డినేటర్ రాష్ట్ర యూత్ సెక్రటరీ దాసరి పవన్ ఆధ్వర్యంలో సిద్దిపేట వద్ద గజ మాల తో సత్కరించి ఘన స్వాగతం పలకడం జరిగినది. ఈ కార్యక్రమం లో బండిపల్లి కృష్ణ. భానుచందర్. పర్శరాములు. కానాపురం సాయి. నరేష్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది

## పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి సిసిఎల్ఏ నవీన్ మిట్టల్



అక్షర విజేత సిద్దిపేట
పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు సిసిఎల్ఏ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పెండింగ్ లొ ఉన్న ధరణి దరఖాస్తుల వివరాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ..సిద్దిపేట జిల్లాలో 10వేల దరఖాస్తుల పెండింగ్ లో ఉన్నాయని మండలాలవారీగా ఆర్టీవోలు, తాసిల్దార్లతో ప్రత్యేకంగా సమీక్షిస్తూ పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిశీలించి ఆన్లైన్లో అప్లోడ్ చేసి రిపోర్ట్ పంపించాలని, పెండింగ్ దరఖాస్తులు పూర్తిచేయడంపై ప్రధానంగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ల ను ఆదేశించారు. అలాగే ప్రతి శాసనసభ నియోజకవర్గ పరిధిలో 1 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు 20 ఎకరాల భూమిని గుర్తించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీవోలు, సదానందం బన్సీలాల్ రామ్మూర్తి, అన్ని మండలాల తాసిల్దార్లు, జిల్లా ధరణి కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడాలి

## ఎంపీపీ అరుణ, జడ్పీటిసి శారద

**అక్షర విజేత మరిపెడ:-**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ లో మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి గుగులోత్ అరుణ రాంబాబు అధ్యక్షతన జరిగింది. మండలం లోని వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో వివిధ గ్రామాలకు మిషన్ భగీరథ వాటర్ అన్ని గ్రామాలకు చేరుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వల్ల కొన్ని గ్రామాలలో వైర్లు లూజు ఉండడం గ్రామాలలో ఇండ్లపై లైన్ పోవడం వల్ల తానంచర్ల పరిధిలో ఓ ఇల్లు దగ్ధమైందని అన్నారు. అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని పదేపదే చెప్పిన అనిపించుకోవడంలేదని అధికారులు తీరు మారాలని వారు సూచించారు. తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి శారదా రవీందర్, ఎంపిడిఓ రేవతి, వైస్ ఎంపిపి గాదె అశోక్ రెడ్డి, శేషశైనం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి వరం : ఎమ్మెల్యే వివేకానంద్



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద130- సుభాష్ నగర్ డివిజన్ సూరారం కి చెందిన ఇందుకూరి పూర్ణచందర్ రాజు కుమార్తె అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వగా, ఆపరేషన్ చెయ్యాలని డాక్టర్స్ సూచించారు. ఆపరేషన్ చేయడానికి డబ్బులు లేవకపోవడంతో ఆసుపత్రిలో తమ కుమార్తె ఆపరేషన్ పై కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ.వివేకానంద్ ని కలిసి సమస్య వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 1,50,000 రూపాయల ఎల్ఓసిని తెప్పించి పూర్ణచందర్ రాజు కి ఇప్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఆపదలో ఉన్న నిరుపేదలకు ఒక వరమన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మీపతి రాజుగారు, సత్తిబాబు, గిరిబాబు, నరసింహ, వేంకటపతి రాజు, చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగించిన సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి




అక్షర విజేత సిద్దిపేట ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ చింతమడక గ్రామానికి చెందిన కేమ్మసారం చంద్రం తన ఫోన్ పోగొట్టుకుని పోలీస్ స్టేషన్ కు రాగా కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన డబ్ల్యూ డబ్ల్యూ డబ్లు సి ఈ ఐ ఆర్. గౌట్ ఇన్ అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేయడం జరిగింది. ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ను స్వాధీనం చేసుకుని శనివారం రోజు బాధితుడికి ఫోన్ అందజేయడం జరిగింది.ఎవరైతే ఫోన్ పోగొట్టుకుంటే మరియు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సి ఇ ఐ ఆర్(సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

# డిఎస్ ఇకలేరు -అంతక్రియలకు సీఎం రేవంత్ హాజరు



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : రాజకీయ దురంధరుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు, మాజి మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు, మున్నూరు కాపుల ముద్దుబిడ్డ ధర్మపురి శ్రీనివాస్ శనివారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో గుండెపోటుతో మరణించారు. దాంతో కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదం నెలకొంది. 76 సంవత్సరాల ధర్మపురి శ్రీనివాస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనే కాకుండా, రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో కూడా సీనియర్ రాజకీయవేత్తగా మంచి గుర్తింపు ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ దిగ్గజాలలో డిఎస్ ఒకరు. 1948 సెప్టెంబర్ 27 న నిజామాబాద్ జిల్లా వేల్పూర్ లో డిఎస్ జన్మించారు. ఎన్.ఎస్.యు.ఐ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఆ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశాడు. అనంతరం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ లో పలు పదవులు పొంది చురుకైన నాయకుడుగా పేరు సంపాదించారు. ఉమ్మడి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని ఆర్బీఐ లో ఉద్యోగం చేస్తుండగా, దివంగత ప్రధాని ఇందిరాగాంధీ యువత రాజకీయాల్లోకి రావలని పిలుపునివ్వడంతో 1981లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించారు. జిల్లాకు చెందిన దివంగత నేత అర్గుల రాజారం శిష్యుడిగా నిజామాబాద్ జిల్లా రాజకీయాల్లో డిఎస్ అరంగేట్రం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నిజామాబాద్ నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1989, 1999,2004లో నిజామాబాద్ స్థానం నుండి ఎన్నికయ్యారు. 2004లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో క్యాబినేట్ మంత్రిగా పనిచేశారు. 1989 నుండి 1994 వరకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, ఐ అండ్ పిఆర్ మంత్రిగా పనిచేశారు. 2004 నుండి 2009 వరకు ఉన్నత విద్య, అర్బన్ ల్యాండ్ సీలింగ్ మంత్రిగా సేవలందించారు. 2004, 2009లలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం సాధించడానికి రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కలసి పని చేసి మరోమారు అధికారాన్ని చేపట్టారు. 2004లో టిఆర్ఎస్ (బిఆర్ఎస్), కాంగ్రెస్ పార్టీతో పొత్తులో క్రియాశీలక పాత్ర పోషించారు. 2004, 2009 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా అప్పటి శాసనసభ పక్ష నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కలిసి విశేషంగా కృషి చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు. తెలంగాణ ఉద్యమ ఫలితంగా 2009లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంగా అధికారంలోకి వచ్చిన నిజామాబాద్ నియోజకవర్గంలో బీజేపి ఎమ్మెల్యే యెండల లక్ష్మినారాయణ చేతిలో డిఎస్ ఓటమి చెందడం పార్టీ శ్రేణులు నిరుత్సాహం చెందారు. అనంతరం జరిగిన పరిణామాలలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందడం, ముఖ్యమంత్రి పదవి ఖాళీ కావడంతో పాటు డిఎస్ ఎమ్మెల్యేగా లేకపోవడంతో ముఖ్యమంత్రి పదవి దక్కకపోవడం డిఎస్ ని చాలా నిరాశకు గురి చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ వద్ద డిఎస్ వీరవిధేయుడుగా మంచి గుర్తింపు ఉంది. అలాగే జాతీయ స్థాయి నాయకులైన ప్రణబ్ ముఖర్జీ, దిగ్విజయ సింగ్,జైపాల్ రెడ్డి, గులాంనబి ఆజాద్ తదితర నేతలతో సత్సంబంధాలు కొనసాగించారు. 2013 నుంచి 2015 వరకు ఎమ్మెల్సీగా ఉంటు శాసనమండలిలో విపక్ష నేతగా పనిచేశారు. పార్టీ అధినాయకత్వం రెండవసారి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వకపోవడంతో అసంతృప్తికి లోనై పార్టీకి రాజీనామా చేసి 2015లో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. అప్పటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి డీఎస్ సేవలను గుర్తించి అంతరాష్ట్ర వ్యవహారాలను చూసే విధంగా ప్రభుత్వ సలహాదారులుగా నియమించారు. 2016 నుంచి 2020 వరకు తెలంగాణ నుండి రాజ్యసభ సభ్యుడిగా మాజీ సీఎం కేసీఆర్ అవకాశం కల్పించారు. పార్టీలో తనకు ప్రాధాన్యత ఇస్తలేరని ముఖ్యమంత్రి తనయ కవితతో విభేదించి బిఆర్ఎస్ పార్టీలో అసమ్మతి నేతగా 2022 వరకు కొనసాగారు. అనంతరం 2023లో తిరిగి కాంగ్రెస్ పార్టీలో ధర్మపురి శ్రీనివాస్ చేరారు. డిఎస్ కు ఇద్దరు కుమారులు, మొదటి కుమారుడు ధర్మపురి సంజయ్ నిజామాబాద్ నగర మున్సిపల్ మొదటి మేయర్ గా పనిచేశారు. రెండవ కుమారుడు ధర్మపురి అరవింద్ 2019 లో బిజెపి పార్టీ నుండి పార్లమెంట్ సభ్యునిగా గెలుపొంది, 2024 లోను రెండవసారి కూడా ఎంపీగా కొనసాగుతున్నారు. ధర్మపురి శ్రీనివాస్ పార్థివదేహాన్ని హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో ఉన్న ఆయన స్వగృహానికి తరలించారు. శనివారం సాయంత్రం డిఎస్ సొంత జిల్లా అయిన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నివాసానికి తరలించనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదే%ా

# బాధ్యతాయుతమైన విధులను నిర్వహింప చేసిన ఘనత పార్వతిదే - జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కరోనా సమయంలో బాధ్యతాయుతమైన విధులను నిర్వహించిన ఘనత పార్వతిదని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ లో ఎం.ఎస్.వి.ఎల్ పార్వతి అసిస్టంట్ నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-3 పదవి విరమణ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లిష్టమైన కరోనా సమయంలో జిజిహెచ్ నిజామాబాద్ లో నర్సింగ్ సూపరింటెండెంట్ గా ఆమె సారధ్యంలో నర్సింగ్ సిబ్బంది కరోనాకు బయపడకుండా ప్రోత్సాహం అందించి వారిచే బాధ్యతాయుతమైన విధులను నిర్వహింప చేసిన ఘనత పార్వతిదని అన్నారు. నర్సింగ్ వృతిలో ఎన్నో సేవలు, మరెన్నో విజయాలను అందించారని, ఎన్నో అవార్డులు రివార్డులు సాధించారని, సమయపాలన పాటిస్తూ, అధికారుల ఆదేశాలను సక్రమంగా నిర్వర్తించి నేటి యువ నర్సింగ్ అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. ఇక వారి జీవిత భాగస్వామి సాయి ప్రసాద్ గురించి చెప్పాలంటే వారు చాలా సహనశీలి, ఉదారస్వభావులు. వృత్తిరీత్యా పత్రికా రంగం అయినా ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న వారి సతీమణి విధులకు ఏ రోజు ఆటంకం కలిగించలేదన్నారు. వారు పాలనలో జోక్యం చేసుకోలేదని తెలిపారు. ఇప్పటివరకు ఎంతో అన్యోన్యంగా కొనసాగిన వారి దాంపత్య జీవితం ఈ పదవి విరమణ తర్వాత వీరు మరింత అన్యోన్యంగా గడపాలని, ఆ భగవంతుడు వారిద్దరికీ ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని, వారి జీవితం ఎంతో ప్రశాంతంగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఆస్పత్రి సిబ్బంది ఎం.ఎస్.వి.ఎల్ పార్వతిని ఘనంగా సత్కరించి, సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండపాక కళాశాలలో హాఫ్ మారథాన్ పోస్టర్ ఆవిష్కరణ




అక్షర విజేత కొండపాక

సిద్దిపేటలో జూలై 28న జరిగే ఆఫ్ మారథాన్ పోస్టర్ను శనివారం కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఆరోగ్యం పరిరక్షణలో భాగంగా సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5 కే ఎం 10 కేఎం 20కేఎం కేటగిరీలలో పోటీలు నిర్వహిస్తున్నట్టు రన్నర్స్ అసోసియేషన్ ప్రతినిధి అమరేందర్ రెడ్డి పేర్కొన్నాడు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయం చేయాలని కోరారు కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో హిందీ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

అక్షర విజేత కొండపాక


మోడల్ స్కూల్ లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో హిందీ సబ్జెక్టు బోధించుటకు అవర్లీ బేస్డ్ ప్రకారం పనిచేయడం కోసం ఆసక్తి కలవారు దరఖాస్తులు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వన్నీసా తెలిపారు. అర్హత కలిగిన వారు సర్టిఫికెట్లతో జూలై 4న ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు.

# యువత కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుండి పోరాటం చేస్తుంది



అక్షర విజేత:చిగురుమామిడి: యువత భవిష్యత్తులో బీజేపీ ఆడుకుంటుందని కాంగ్రెస్ నాయకులు బోయిని వంశీకృష్ణ విలేకరుల సమావేశంలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నీట్ పరీక్ష పేపర్ లీక్ వలన యువత ఆధర్యపడవద్దని వారికి న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అండగా ఉంటారని తెలిపారు. నీట్ పరీక్షలో అన్యాయం జరిగిన వారి గొంతుకను పార్లమెంట్ వరకు తీసుకెళ్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చిన సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా రాహుల్ గాంధీ చర్చిస్తూ ఉండగా మైక్ కట్ చేయడం అప్రజాసామ్యమని వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివలన ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని ఒక నియంత లాగా దేశాన్ని మార్చబోతున్నాం అనే సంకేతాలు ఇచ్చినట్లుగా ఉందన్నారు.నీట్ అంశం దేశం మొత్తం ప్రధాన చర్చనీయాంశంగా ఉన్న సమయంలో ప్రధాని మౌనం పాటించడం ఏందని ప్రశ్నించారు. వారికి న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన పోరాడుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రజాస్వామ్య రక్షణకై ఈ దేశానికి వెన్నుముక అయినటువంటి యువత కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుండి పోరాటం చేస్తామని అన్నారు

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్



అక్షర విజేత, రాయికల్: రాయికల్ పట్టణ కేంద్రంలోని వార్డులలో శనివారం మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలో భాగంగా పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్నామని, ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకుంటామని, సాయంత్రం వేళలలో వార్డులకు దోమల నివారణకు యంత్రము (ఫ్రాగ్ మిషన్) ద్వారా రసాయనపు పొగను వదిలిపెడతామన్నారు. పట్టణ ప్రజలు ఇండ్లలోని పాత సామాన్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల బెడద నుండి రక్షించుకోవడానికి ఇంట్లో దోమతెరలు వాడాలని, వర్షాకాలంలో వ్యాధులు తొందరగా ప్రబలే అవకాశం ఉండటం వల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు.

విజేత
ఆదివారం జూన్ 30,2024

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



## ప్రతి ఒక్కరూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అన్నారు




అక్షర విజేత సిద్దిపేట
బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి నిస్సహాయత లేని చిరునవ్వులే మన లక్ష్యం చిన్న పిల్లల్ని ఎవరైనా వెట్టిచాకిరి గురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు.ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ ద్వారా ఇప్పటివరకు 946 మంది పిల్లలను సేవ్ చేయడం జరిగింది.జూలై 1 నుండి 31-07నెల వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ నిర్వహణ గురించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంటు అధికారులు మరియు సిబ్బందితో పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ ద్వారా ఇప్పటివరకు 946 మంది పిల్లలను సేవ్ చేయడం జరిగింది. అన్ని డిపార్ట్మెంట్ కలిసి టీం వర్క్ చేయాలని, టీం వర్క్ ద్వారా సాధించలేనిది ఏదీ లేదని,టీం వర్క్ చాలా ముఖ్యమన్నారు. హాట్ స్పాట్స్ పై నిఘ ఉంచాలి, గతంలో రిస్క్యూ చేసిన పిల్లల యొక్క పరిస్థితి గురించి అడిగి తెలుసుకోవాలి. 18 సంవత్సరాల లోపు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో పనిచేస్తూ పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్లలో, మరే ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన/వదిలివేయబడిన, పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుందిని. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాట మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేకంగా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. విరితో పాటు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు.బాలకార్మిక ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా రిహాబిలిటేషన్ సెంటర్ కు పంపించడం జరుగుతుంది. రిహాబిలిటేషన్ సెంటర్ కు పంపించే ముందు జిల్లా మెడికల్ అధికారులతో టెస్ట్ నిర్వహించాలని సూచించారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించి బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలని సూచించారు. బాలకార్మికుల లేకుండా సమిష్టిగా కృషి చేద్దామని, వారికి కావలసిన అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. బడి ఈడు కొచ్చిన పిల్లలు బడిలో ఉండాలని, చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి మోహం లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న, లేక వారితో బలవంతంగా పని చేయించిన, ఒంటరిగా బాధపడుతున్న బాలలను చూసినప్పుడు, ఆశ్రయం అవసరమైన బాలలను చూసినప్పుడు, తప్పిపోయిన మరియు వదిలివేయబడిన బాలలను చూసినప్పుడు, శారీరకంగా మానసిక మరియు లైంగిక దోపిడికి గురవుతున్న బాలలను చూసినప్పుడు, ఆర్థికంగా దోపిడీకి గురవుతున్న బాలకార్మికులను చూసినప్పుడు, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 87126 67100 ఉమెన్ సేఫ్టీ వింగ్ హైదరాబాద్ 9440700906, ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని పోలీస్ కమిషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ముస్కాన్ -ఎక్స్ కు సంబంధించిన వాల్ పోస్టర్ లను రిలీజ్ చేయడం జరిగింది. ఈ సమావేశంలో డిడబ్ల్యుఓ శారద, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ గురుస్వామి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, కే రాజలింగం సిడబ్ల్యుసి చైర్మన్ సిద్దిపేట్, కే. రాము డిసిపిఓ, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ మమత, సఖి అడ్మిన్ ప్రతిమ, యాదగిరి రెడ్డి ఎస్ఐ, శ్రీరాములు ఏఎస్ఐ, డిసిపిఓ/ చైల్డ్ లైన్ సిబ్బంది రమేష్, రాజు, నర్సింలు, అనిత, కనకరాజు, రేష్మ, మహేష్, మౌనిక, ఉమ, రాజు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు షీటీమ్, ఆపరేషన్ ముస్కాన్ సిబ్బంది మరియు పోలీస్ అధికారులు సిబ్బంది, రాజు, నర్సింలు, అనిత, కనకరాజు, రేష్మ, మహేష్, మౌనిక, ఉమ, రాజు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు షీటీమ్, ఆపరేషన్ ముస్కాన్ సిబ్బంది మరియు పోలీస్ అధికారులు సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి అమరవాయి కృష్ణారెడ్డి గారు నీ బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదు మాజీ ఎంపిటిసి అమరవాయి కృష్ణారెడ్డి .



అక్షర విజేత గద్వాల్
నువు అన్యంగా మద్దగర ప్లాటు లాక్కోవాలని చూడడం అన్యాయం కాదా
నువ్వు నీ సొంత పొలాన్ని 20 సంవత్సరాల క్రితం వెంచర్ వేసి ఫ్లాట్లు అమ్మడం నిజం కాదా ఆనాడు మాకు మాయ మాటలు చెప్పి నారా చంద్రబాబు నాయుడు పాదయాత్ర ఉంది మన ఊరి దగ్గర నా పొలంలో బస చేస్తున్నాడు అని వెంచర్లో ఉన్న నెంబరు రాళ్లను తీసివేసి ఆ పొలాన్ని చదును చేసి తర్వాత మీ ఫ్లాట్లో మీకు నెంబర్ రాళ్లు పాతి ఇస్తానని చెప్పడం నిజం కాదా అప్పటి నుంచి ఇప్పటిదాకా ఆ మాసం కి చేస్తా ఈ మాసం కి చూపిస్తా గద్వాల జాతరకి చేస్తా మల్దకల్ జాతరకి చేస్తా ఉగాది పండుగకి రిజిస్ట్రేషన్ చేస్తా అని చెప్పి కల్లబొల్లి మాటలు చెప్పి మమ్మల్ని నమ్మించడం చేసింది నువ్వు కదా గుర్తుపెట్టుకో కృష్ణారెడ్డి పేదల దగ్గర లాక్కోవడం నీకి న్యాయం అనిపిస్తుందా ఒక్కసారి ఆలోచించుకో మేము వాట్సాప్ లో సోషల్ మీడియాలో పెట్టేవి అబద్ధపు మెసేజ్లు అంటావా దానికి చట్టరీత్యా చర్యలు ఉంటావి అనడం చాలా సిగ్గుచేటు ఎందుకు మా జీవితాలతో ఆడుకుంటున్నావు మా ఫ్లాట్లు మా మొఖాన పడే మేము ఎందుకు సోషల్ మీడియాలో పెడతం మాకు న్యాయం జరుగుతుంది అని పెడుతునాము
నిను రాజకీయంగా మేము ఏమి దెబ్బతీయం మాకు ఏమీ అవసరం లేదు
నీ రాజకీయం నువ్వు చేసుకో మాకు అవసరం లేదు కానీ బడుగు బలహీన వర్గాల జోలి వస్తే నిన్ను ఎలక్షన్ సమయంలో రాజకీయంగా మట్టు పెడతాం నిన్ను ఖబర్దార్ గుర్తు పెట్టుకో కృష్ణారెడ్డి
మీ కార్యకర్తలతో మీరు ముచ్చటిస్తున్నారంట నేను ఎవరికీ అన్యాయం చేసినాను రా మీరన్న చెప్పండి రా అన్నారట మీ అన్యాయాల చిట్ట తీస్తే నువ్వు తట్టుకోలేవు
నువ్వు కాదా ఊరుకు సంబంధించిన ఊర బావిని 8.లక్షల రూపాయలతో మట్టితో బావిని బూంచి నీ ఇంటి స్థలంలోకి కలుపుకున్నది నువ్వు కాదా ఇది అన్యాయం కాదా గ్రామానికి సంబంధించిన గ్రామపంచాయతీ నిధులను నువ్వు దుర్వినియోగం చేసింది నువ్వు కాదా ఆనాడు నీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తుల గొడవల్లో నీ ప్రాణాలకు అడ్డం నిలబడింది కోళ్ల గోపాల్ తండ్రి కోళ్ల తిమ్మన్న కాదా ఆ కోళ్ల గోపాల్ కి వెన్నుపోటు పొడిచాలని చూస్తున్నాం ఇది అన్యాయం కాదా
నువ్వు కాదా ఆ వర్గానికి ఈ వర్గానికి మధ్యలో చిచ్చు పెట్టి బడుగు బలహీన వర్గాలకు విభాగాలు పెట్టి గొడవలు పెట్టి మా బహుజనులకు రాళ్లతో కొట్టింది మీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు కాదా ఇంకా మా బహుజనులను మా దళితనను ఇంకా ఎంత బాధలు పెట్టాలని అనుకుంటున్నావు ఇప్పటికైనా మీ అన్యాయాలు మీ అక్రమాలు ఆపుకోవాలని కోరుచున్నాము మాకు న్యాయం చేస్తే బాగుంటుంది కృష్ణారెడ్డి
అసలు నువ్వు రాజకీయంగా పనికిరావు నిన్ను కాంగ్రెస్ పార్టీలో పెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటు ముందు నిన్ను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలి అప్పుడు మా బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుంది

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్లను పట్టుకున్న పోలీసులు




అక్షర విజేత సిద్దిపేట
శనివారం రోజు ఉదయం తెల్లవారుజామున సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగారెడ్డి పల్లి నుండి సిద్దిపేటకు వస్తున్న టిప్పర్ నెంబర్ ఏపీ28 ఎక్స్7414 గలదాని డ్రైవర్ కాంతం శ్రీనివాస్, యజమాని ముల్క మల్లేష్ యాదవ్, ఇబ్రహీం నగర్, చిన్నకోడూరు మండల్, ఇరువురు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు వెళ్లి పట్టుకున్నారు. కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించిన సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు.నర్సాపూర్ చౌరస్తా వద్ద టిప్పర్ నెంబర్ టీఎస్29టీఎ-1743 గలదాని డ్రైవర్ పిల్లి లింగం, యజమాని కొంగరి శ్రీకాంత్, గ్రామం మాటిండ్ల, మండలం నారాయణరావుపేట, ఇరువురు కలిసి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు టూ టౌన్ పోలీసులు కలసి వెళ్లి పట్టుకున్నారు. కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించిన టూటౌన్ పోలీసులు ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## కమిషనర్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోల కార్యక్రమం.






అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ శనివారం రోజు పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు. మందాడి వెంకట సురేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,పోలీస్ కంట్రోల్ రూమ్ సిద్దిపేట, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ నుండి ఇన్స్పెక్టర్ వరకు అంచలంచలుగా పదోన్నతి పొంది డిపార్ట్మెంట్లో 41 సంవత్సరాల సర్వేస్ పూర్తి చేసినారు.గడప సూర్యనారాయణ, గారు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, సబ్ ఇన్స్పెక్టర్ గా అంచలంచలుగా పదోన్నతి పొందారు. డిపార్ట్మెంట్లో 40 సంవత్సరాల సర్వేస్ పూర్తి చేసినారు.శ్రీ గంట భూమయ్య,హెడ్ కానిస్టేబుల్,హుస్నాబాద్ పోలీస్ స్టేషన్, కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ పదవున్నది పొంది డిపార్ట్మెంట్లో 35 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ శనివారం రోజు పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా 40 సంవత్సరాల సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం అభినందనీయమన్నారు ఉద్యోగనిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని తెలిపారు. “పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు” అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు.పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల విధి నిర్వహణలో ఎదురైయిన అనుభవాను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, తెలంగాణ రాష్ట్ర పోలీసు ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం ఎంపీడీవో గా శ్రీనివాస్.



అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి: ఏలేశ్వరం ఎంపీడీవో గా శ్రీనివాస్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఎంపీడీవో గా ఉన్న వి అరుణకుమారి జిల్లా పరిషత్ ట్రైనింగ్ సెంటర్ కు బదిలీపై వెళ్లారు. ప్రత్తిపాడు ఎండిఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న జె శ్రీనివాస్ పదోన్నతపై ఏలేశ్వరం ఇన్చార్జ్ ఎంపిడిఓ గా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, సిబ్బంది సహకారంతో మండలాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.



అక్షర విజేత NEWS

విజేత

ఆదివారం జూన్ 30,2024

హైదరాబాద్

## శ్రీశైలక్షేత్రానికి బంగారు హారం సమర్పణ



అక్షరవిజేత, శ్రీశైలం :
శ్రీశైల దేవస్థానానికి శనివారం హైదరాబాద్ కు చెందిన నూకల నటరాజ్ కుటుంబం తో 375 గ్రాములు 400 మిల్లీగ్రాముల బరువుగల కాసుల బంగారు హారాన్ని సమర్పించారు.ఈ హారం విలువ సుమారు రూ.24,41,433/- లని దాతలు పేర్కొన్నారు.అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో దాతలు ఈ బంగారుహారాన్ని అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు మార్కండేయస్వామి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, అమ్మవారి ఆలయం ఇన్స్పెక్టర్ రామనాయుడులకు అందజేశారు.
అనంతరం వారికి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది.

## లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు-2024 అందుకున్న అంకం చంద్ర మౌళి



అక్షరవిజేత, దేవరకొండ
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళికి లైఫ్ టైం అచీవమెంట్ నేషనల్ అవార్డు 2024,అంకం చంద్రమౌళి తాను 34 సం. రాలు విద్యారంగంలో, 12 సం రాలు ప్రభుత్వ పెన్షందారుల సంఘానికి, సంవత్సర కాలము లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ మిత్ర ద్వారా బీద విద్యార్థులకు, బీద కుటుంబాలకు సహాయం చేయడం, ఉచిత ఆరోగ్య, కంటి పరిక్షా కేంద్రాలు నిర్వహించడం, కరోనా సమయంలో పనులు లేక ఆహారానికి అవస్థలు పడుతున్న కూలీజనాలకు మేమున్నాం అంటూ పద్మశాలి ప్రొఫెషనల్, ఆఫీసియల్ అసోసియేషన్ ద్వార నిత్యావసర సరుకులు అందజేయడం మొదలగు కార్యక్రమంలో చురుకుగా పాలుగొంటున్న సేవలకు గుర్తింపుగా బహుజన సాహిత్య జాతీయ అకాడమి న్యూ ఢిల్లీ వారు 2024 సంవత్సరానికి లైఫ్ టైమ్ అచీవమెంట్ జాతీయ అవార్డు ఈ నెల 25 తేదీన సుందరయ్య విజ్ఞాన భవనంలో జరిగిన సమావేశంలో బహుజన సాహిత్య జాతీయ అకాడమి న్యూఢిల్లి అధ్యక్షులు నల్ల రాదాకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహిత అంకం చంద్రమౌళి మాట్లాడుతూ ఈ అవార్డు పొందడం ఆనందంగా వుంది అని ఈ సమాజము పట్ల నా బాధ్యతనుగుర్తుంచుకుంటాను అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర సాధన ఉద్యమకారులు దరువు ఎల్లన్న, మచ్చ బాస్కర్ రాష్ట్ర బహుజన సాహిత్య అకాడమీ అధ్యక్షులు, అవార్డు కమిటీ జిల్లా అధ్యక్షులు, సామాజిక వేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాలుగోన్నారు

## సిఐ ను సన్మానించిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భీంగల్ సీఐ పి.నవీన్ ను భీంగల్ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భీంగల్ సిఐ పి.నవీన్ ను భీంగల్ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి పరిచయం చేసుకొని శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. అంతేగాకుండా భీంగల్ సీ.ఐ పి.నవీన్ ను పూల మాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా భీంగల్ మండల, పట్టణ, యువజన కాంగ్రెస్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగేంద్రబాబు, శ్రీరామ్ రవి, భాస్కర్, విక్రం, భోజ రాకేష్, పిప్రి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అరిగెల జనార్ధన్, వెన్నెల సందీప్, గొల్ల లింబన్న, పలువురు కాంగ్రెస్ నాయకులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన భీంగల్ సిఐ పి.నవీన్ ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గంజాయి ముఠా అరెస్ట్
## 330 గ్రాముల గంజాయి స్వాధీనం
## 2 మోటార్ సైకిల్లు, 2 మొబైల్ ఫోన్ స్వాధీనం



అక్షర విజేత గజ్వేల్
గంజాయి అక్రమ రవాణా చేయుచున్న ముగ్గురు నిందితుల ను అరెస్టు చేసిన గజ్వేల్ పోలీసులు
నిందితుల వివరాలు
1 టంగుటూరి శివానంద్ తండ్రి శంకర్ వయస్సు 22 సంవత్సరములు, ఇందిరా ప్రియదర్శిని కాలనీ గజ్వేల్ పట్టణం.

2 కుల్దీప్ సింగ్ తండ్రి గోపి సింగ్, వయస్సు 20 సంవత్సరాలు, జుమ్రత్ బజార్ దూల్పేట హైదరాబాద్.

3 అనిత భాయ్ భరత గోపి సింగ్, వయస్సు 45 సంవత్సరములు జుమ్రత్ బజార్ దూల్పేట హైదరాబాద్.
గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా కేసు యొక్క వివరాలు తెలియపరుస్తూ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ ఆదేశానుసారం గజ్వేల్ ఏసిపి కే. పురుషోత్తం రెడ్డి, ఆధ్వర్యంలో గంజాయి ఇతర మత్తు పదార్థాలు, అసాంఘిక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
గజ్వేల్ పట్టణం పిడిచేడ్ రోడ్ శివాజీ స్టాచ్ సమీపంలో పై నిందితుడు టంగుటూరి శివానంద్ గంజాయి అమ్మడానికి ప్రయత్నిస్తున్నాడని సమాచారం రాగా ఇన్స్పెక్టర్ సైదా అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి వెళ్లి పై నిందితున్ని పట్టుకొనగా అతని వద్ద 120 గ్రాముల గంజాయి కలిగి ఉండగా గంజాయి ఎక్కడినుండి వచ్చింది ఎవరి దగ్గర నుండి తీసుకొని వచ్చావని విచారించగా మిగతా ఇద్దరి నిందితుల పేర్లు తెలపగా వారిని కూడా గౌరారం బస్టాండ్ సమీపంలో చాకచక్యంగా పట్టుకొని వారి వద్ద నుండి 210 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురి నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది.
ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు ఇరువురు మాట్లాడుతూ గ్రామాలలో మరియు హోటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు, కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన బాల్కొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వినేష్ సతీమణి ఆరోగ్య సమస్యతో ఆస్పత్రిలో చేరిన విషయాన్ని కార్యకర్తల ద్వారా సమాచారం అందుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాల మోహన్ రెడ్డి మానాల మోహన్ రెడ్డి స్వయంగా బాల్కొండ కాంగ్రెస్ కార్యకర్త వినేష్ కుటుంబానికి విచ్చేసి 5000 ఆర్థిక సాయం కార్యకర్త కుటుంబానికి మానాలమోహన్ రెడ్డి అందజేశారు. వినేష్ సతీమణి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉండి అన్ని విధాలుగా తన వంతు సహకారాలు అందిస్తారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ఒక కుటుంబమని ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందిస్తూ కృషి చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్లో ప్రతి కార్యకర్తలకు పార్టీ అధిష్టానం తో పాటు తాను కూడా జిల్లావ్యాప్తంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన అండగా నిలిచి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలల మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమం



అక్షర విజేత సిద్దిపేట
టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి, బ్యాంకు ఆధార్ కార్డు వివరాలు గుర్తు తెలియని వ్యక్తులకు చెప్పవద్దని సూచించారు. వాట్సప్ కు వచ్చే మెసేజ్లు ఓపెన్ చేసి బ్లూ కలర్ వాటిపై క్లిక్ చేయవద్దని సూచించారు. అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరం జరిగే అవకాశం ఉండదన్నారు. గుర్తు తెలియని వ్యక్తి తెలుగు ఇంగ్లీష్ హిందీ భాషల్లో మాట్లాడితే వెంటనే ఫోన్ కట్ చేయాలని మరియు ఆ నెంబర్ను బ్లాక్ చేయాలని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే టోల్ ఫ్రీ నెంబర్లు 1930, కాల్ చేయాలని సూచించారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి చట్టాన్ని చేతిలోకి తీసుకొని కొట్టడం లాంటి పనులు చేయవద్దని సూచించారు.పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సంఘవిద్రోహశక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, విడి విత్తనాలు కొనవద్దని సూచించారు. విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలని సూచించారు.పోలీస్ కళా బృందం కనువిప్పు అనే కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాల పై మరియు మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు గురించి, పేకాట ఆడుట వలన కుటుంబలో జరుగుతున్న పరిణామాలను, వరకట్నం వలన జరుగుతున్న సంఘటనలు గురించి, ఈమధ్య జరుగుతున్న ఆత్మహత్యలు గురించి, మరియు వృద్ధులైన తల్లిదండ్రులను మంచి చూసుకోవాలి, డ్రైవింగ్ లైసెన్స్ , షీ టీమ్స్ జరుగుతున్న సైబర్ నేరాల గురించి పాటల ద్వారా, సిడిల ద్వారా కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, బిక్షపతి, హరిప్రసాద్, ప్రకాష్, శైలజ పాటల రూపంలో మరియు నాటకం రూపంలో ప్రజలను చైతన్య పరిచినారు.గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 18 మందికి 9000 వేల రూపాయలు జరిమానా.

అక్షర విజేత సిద్దిపేట

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 18, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శనివారం రోజు సిద్దిపేట అడిషనల్ జెఎఫ్సియం వి. శ్రావణి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 18 మందికి ? 9,000/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.బీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శనివారం రోజు సిద్ధిపేట అడిషనల్ జెఎఫ్సియం వి. శ్రావణి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 18 మందికి ? 9,000/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## టెక్నాలజీ ద్వారా చాకచక్యంగా నిందితుని పట్టుకున్న గజ్వేల్ పోలీసులు



అక్షర విజేత గజ్వేల్

ట్రాలీ ఆటో దొంగలించి మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎటిఎం పగలగొట్టి డబ్బులు దొంగతనానికి ప్రయత్నించిన నిందితున్ని అరెస్టు చేసిన గజ్వేల్ పోలీసులు

నిందితుని వివరాలు

మహమ్మద్ అలీ బాబా అలియాస్ మహమ్మద్, తండ్రి.మోహినుద్దీన్, వయస్సు 26 సంవత్సరాలు, గ్రామం అంకిరెడ్డిపల్లి, మండలం రాయపోల్, జిల్లా సిద్దిపేట. ప్రస్తుత నివాసం వంటిమామిడి, ములుగు మండలం.

కేసు యొక్క వివరాలు గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు తెలియపరుస్తూ తేదీ 26.6.2024 నాడు రాత్రి ఫిర్యాదిదారుడి నేతి నాగరాజు యొక్క ట్రాలీ ఆటో దొంగలించుకొని పోయి అదే విధంగా అదే రోజు రాత్రి పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎటిఎంను పగలగొట్టి అందులోనే డబ్బులను దొంగలించుకుని వెళ్లే ప్రయత్నం చేసి విఫలం చెంది పారిపోయినాడు. ఇట్టి విషయంలో గజ్వేల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు రాగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు సిబ్బందితో కలిసి పరిశోధన ప్రారంభించి

పరిశోధనలో భాగంగా టెక్నాలజీ ఉపయోగించి పై నిందితున్ని టెక్నాలజీ ద్వారా గుర్తుపట్టి నిందితున్ని పట్టుకొని విచారించి దొంగలించిన ట్రాలీ ఆటోను స్వాధీనం చేసుకుని పై రెండు కేసులలో అరెస్టు చేసి జ్యుడిషియల్ డిమాండ్ కు పంపించడం జరిగింది.

ఈ కేసును టెక్నాలజీ ద్వారా చాకచక్యంగా చేదించినందుకు గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు, మరియు క్రైమ్ పార్టీ సిబ్బందిని గజ్వేల్ ఎసిపి కే పురుషోత్తం రెడ్డి, అభినందించారు.

## మాజీ పిసిసి అధ్యక్షులు డిఎస్ మృతి తీరనిలోటు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ పిసిసి అధ్యక్షులు, కేంద్ర, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు డి. శ్రీనివాస్ చిత్రపటానికి జ్యోతిని వెలిగించి పూలమాలలు వేసి వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, ఘన నివాళులర్పించారు. పిసిసి అధ్యక్షులుగా విధులు నిర్వర్తించి రాష్ట్రవ్యాప్తంగా, జిల్లావ్యాప్తంగా అటు ప్రజలకు సేవ చేస్తూ, ఇటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, రాష్ట్ర పార్టీ నేతల నాయకుల, కార్యకర్తల మెప్పు పొందిన ఏకైక నేత డి.శ్రీనివాసేనని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులతోపాటు, నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మాజీ పీసీసీ అధ్యక్షులు ఆయనకు ఆత్మ శాంతి కలగాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం అందించాలని వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.



## పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెంచాలి డాక్టర్ బి అనురాధ ఐపిఎస్



అక్షర విజేత సిద్దిపేట

కోర్టు డ్యూటీ విధులు నిర్వహించే సిబ్బంది (సిడిఓ)తో శనివారం రోజు కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్.ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్, కేసులలో శిక్షల శాతం (కన్విక్షన్ రేట్) పెంచాలని , వివిధ ప్రతి ఒక్క కోర్టు కానిస్టేబుల్ కోర్టు క్యాలెండర్ తయారు చేసుకోవాలని సూచించారు. కోర్టుల వైజ్ గా కోర్టు క్యాలెండర్ తయారు చేయాలని తెలిపారు. నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలని తెలిపారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సాక్ష్యం చెప్పే సమయంలో సాక్షులకు కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా మోటివేట్ చేయాలని సూచించారు. సాక్షులను షెడ్యూల్ ప్రకారం తప్పకుండా కోర్టులో హాజరు పరచాలని సూచించారు. నాన్ బేలబుల్ వారెంట్ వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ట్రయిల్ బేక్ కావద్దని తెలిపారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ మరియు గ్రేవ్ కేసులలో సంబంధిత సాక్షులను కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా మోటివేట్ చేయాలని సూచించారు., నేరస్థులకు కేసులలో శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. మరియు నేరస్తులలో మార్పు వస్తుందన్నారు, నేరస్తులకు శిక్ష పడితే ప్రజలలో భద్రతా భావం పెరుగుతుందన్నారు. ప్రజల భద్రతా భావాన్ని పెంచడం మనందరి బాధ్యతని తెలిపారు. నేరస్తులకు శిక్షలు పడే విధంగా కోర్టు డ్యూటీ అధికారులు విధులు నిర్వహించాలన్నారు. నాన్ బేలబుల్ వారెంట్స్ పై పెండింగ్ ఎందుకు ఉందో క్లుప్తంగా అడిగి తెలుసుకుని ఎగ్జిక్యూటివ్ గురించి తగు సూచనలు సలహాలు చేశారు. పోక్సో క్రైమ్ అగ్నిస్ట్ ఉమెన్ కేసులలో ఉన్న ప్రాపర్టీని త్వరగా కోర్టులో డిపాజిట్ చేయాలని తెలిపారు. ఫోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో ట్రాయల్ సమయంలో సంబంధిత ఇన్వెస్టిగేషన్ అధికారులు తప్పకుండా మానిటర్ చేయాలని సూచించారు. కోర్టు అధికారులతో సంబంధిత ఏపీపీ, మరియు పిపిలతో మంచి లైజనింగ్ ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. క్రమం తప్పకుండా కోర్టుకు వెళ్లాలని సూచించారు. చార్జిషీట్ కోర్టులో దాఖలు చేసేటప్పుడు సంబంధిత పేపర్లు అన్నీ ఒకసారి చెక్ చేసుకుని దాఖలు చేయాలని చెప్పారు. కోర్టు డ్యూటీ వర్టికల్ లో పారదర్శకంగా విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు అందజేస్తామని తెలిపారు. సమన్స్, వారెంట్ మరియు కోర్టు డిస్పోజల్ కన్విక్షన్, కాంప్రమైజ్, అక్విట్ తదితర సమాచారాన్ని ప్రతి రోజు సిసిటిఎన్ఎస్ లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు, సమన్స్, వారెంట్స్ పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు, ప్రతి శనివారం పోలీస్ స్టేషన్లో సిడిఓ మీటింగ్ నిర్వహించి గత వారం నుండి కోర్టులో జరిగిన ట్రాయల్స్, అక్విటైన కేసుల గురించి, శిక్షలు పడ్డ కేసుల గురించి, సమన్స్, వారెంట్, ఎగ్జిక్యూటివ్ మరియు ఇన్వెస్టిగేషన్లో ఏమైనా పొరపాట్లు ఉంటే ప్రతి ఒక్కరికి తెలియపరచాలని సూచించారు. ఎఫ్ఐఆర్ నుండి చార్జిషీట్ వరకు ప్రతి ఒక్కటి సక్రమంగా ఉండేటట్లు మానిటర్ చేయాలని సూచించారు. తప్పకుండా 60 రోజులలో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. కోర్టు డ్యూటీ ఆఫీసర్ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి కన్విక్షన్ రేటు పెంచాలని సూచించారు. ప్రతి కోర్టు డ్యూటీ అధికారి నీతి నిజాయితీగా విధులు నిర్వహించాలని సూచించారు.

నూతన చట్టాలు మూడు చట్టాలు - భారతీయ న్యాయ సంహిత బి ఎన్ ఎస్ భారతీయ నాగరిక్ సురక్ష సంహిత బి ఎన్ ఎస్ భారతీయ సాక్ష్యా అధినియం బి ఎస్ ఏ-2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి. నూతన చట్టాల గురించి ఇన్స్పెక్టర్ కమలాకర్, ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఎస్ఐ నరేందర్ రెడ్డి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన చట్టాల్లో ఉన్న శిక్షలు గురించి మరియు కోర్ట్ ప్రాసెస్ గురించి తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

కోర్టు విధులు నిర్వహించే సిబ్బంది ప్రతి ఒక్కరూ నూతన చట్టాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటీ కోర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు, కోర్టు లైజనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ ఎలాంటి పరిమితి లేకుండా రైతు భరోసా ఇవ్వాలి ప్రభుత్వ ప్రజాభిప్రాయ సేకరణలో రైతుల డిమాండ్



అక్షరవిజేత, పాపన్నపేట

రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని అన్నదాతలు డిమాండ్ చేశారు . శనివారం ప్రభుత్వ ఆదేశానుసారము పాపన్నపేట మండలం చీకోడు గ్రామంలో రైతు భరోసా పథకముపై అభిప్రాయ సేకరణ నిర్వ హించారు.ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు, సొసైటీ చైర్మన్ దత్త రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కింద పెట్టుబడి సాయం, సాగు చేసే రైతులందరికీ పరిమితి లేకుండా రైతుబరోసా పథకం వర్తింప చేయాలని కోరారు. కౌలు రైతులకు సైతం రైతుభరోసా పథకం ఇవ్వాలన్నారు .పెట్టుబడి సహాయం సకాలంలో రైతులకు అందేలా చూడాలన్నారు . కాగా మరి కొంత మంది రైతులు కేవలం 5 ఎకరాల వరకే పరిమితం చేయాలని అధికారులకు సూచించారు. సమగ్ర సర్వే చేయించి వ్యవసాయేతర భూములను తొలగించి కేవలం సాగు భూములకు మాత్రమే ఇవ్వాలన్నారు.10 ఎకరాల వరకు పరిమితి విధించి పెట్టుబడి సాయం రైతు భరోసా కింద అందించాలని కొంత మంది తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ అభిప్రాయ వివరాలని రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని వ్యవసాయ శాఖ డీఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అల్లాదుర్గ్ క్లస్టర్ ఇంచార్జ్, సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఫైజుద్దీన్, మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

## కుటుంబానికి 10 ఎకరాల వరకు భరోసా ఇవ్వాలి -రైతు భరోసా సూచనాలపై అన్నదాతల అభిప్రాయం




అక్షర విజేత, మాక్లూర్ : మండల కేంద్రం మాక్లూర్ లో ఉన్న సొసైటీ కార్యాలయ ఆవరణలో రైతు భరోసా అమలు విధానంపై శనివారం ప్రత్యేక మహాజన సభను ఏర్పాటు చేశారు.చైర్మన్ అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభకు జడ్పీ చైర్మన్ విఠల్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలనుంచి వచ్చిన అనేక మంది రైతుల నుంచి జిల్లా అధికారి పాపయ్య అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో రాళ్లు గుట్టలు,రహదారులకు సొమ్ము అందిందని ఇప్పుడు అలా జరుగకుండా సాగు భూములకు మాత్రమే ఇవ్వాలని అన్నదాతలు ముక్తకంఠంతో తేల్చి చెప్పారు.కనీసం ఒక కుటుంబానికి 10 ఎకరాల వరకు రైతు భరోసా పథకాన్ని అన్ని రకాల పంటలు పండించే రైతులకు వర్తింపజేయాలని కోరారు.అనంతరం విఠల్ రావు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని ఇచ్చిన రైతు రుణం తీర్చుకోలేనిదని పేర్కొన్నారు.ప్రతి మనిషికి అన్నం పెట్టే రైతులకు అండగా ప్రభుత్వాలు నిలవాలని ఆకాంక్షించారు. రైతుల అభిప్రాయ సేకరణ పంచి పరిణామంగా ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాధికారి పద్మ,ఎంపిటిసి వెంకటేశ్వర్రావు,మాజీ చైర్మన్ లు డేగ పోశెట్టి,భాస్కర్ రావు,దయాకర్ రావు,కార్యదర్శి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ అక్రమాలపై సభ్యుల ఆగ్రహం



అక్షర విజేత, మాక్లూర్ : మాక్లూర్ సొసైటీ అక్రమాలపై సంఘంలోని సభ్యులు తీవ్రంగా స్పందించారు. తమ రక్తపు బొట్టులు చిందించి ఇచ్చే డబ్బులను దుబారా చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పట్టుబట్టారు. కొనుగోలు కేంద్రాలు,ఎరువుల విక్రయాల్లో జరిగిన అంతులేని అవినీతి బాగోతాన్ని అధికారికంగా శనివారంనాడు జరిగిన సభ్యుల సమావేశంలో స్థానిక కార్యదర్శి విష్ణువర్ధన్ రైతులకు వివరించారు. అవినీతి జరిగిన అంకెలను చెవులరా విన్న సభ్యులు కోపోద్రుక్తులయ్యారు.తమకు ఎక్కడ ఒక్క బస్తా ఇవ్వని పాలకులు లక్షల రూపాల్లో ఎరువుల బస్తాల సొమ్మును కాజేయడం ఏంటని ప్రశ్నించారు. ధాన్యం బస్తాల హమాలి సొమ్మును కూడా తమ వద్ద ముక్కుపిండి సిబ్బంది వసూలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వాటా ధనానికి లాభాల వాటా జమకడ తారనుకుంటే సంఘం మనుగడనే ప్రశ్నార్థకంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఉన్న ప్రజాప్రనిది ప్రశ్నించేవాళ్ళని బెదిరించేవారని అందులో భాగంగానే అక్రమాలు జరిగాయని అన్నారు.తరుగు,తాళ్ళు పేరిట తమను నిండా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకాలం ఏ సమావేశంలో కూడా అవినీతి లెక్కలు చెప్పకపోవడంపై సభ్యులు పాలక వర్గంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అవినీతికి పాల్పడ్డ వారిని ఎవరిని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. తక్షణమే ఉన్నత స్థాయి అధికారులతో విచారణ జరిపి నిధులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలోసొసైటీ పరిరక్షణ కోసం సభ్యులందరం కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. దీనికి సంబంధించి ఏకగ్రీవ తీర్మానం సభ్యులు తీర్మానించారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
ఆదివారం జూన్ 30,2024
హైదరాబాద్

STAY CONNECTED
SUBSCRIBE
ENABLE
NOTIFICATION

## శ్రీభక్త మార్కండేయ నాటక కళా మండలి సభ్యులకు మహానంది జాతీయ పురస్కారం




అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండల కేంద్రానికి చెందిన శ్రీ భక్త మార్కండేయ నాటక కళా మండలి సభ్యులు బండారి అశోక్,కుసుమ గణేశం,రాగుల రవీందర్,పన్నాటి సంతోష్ కుమార్,భోగ పురుషోత్తం,కొక్కుల సుధాకర్,బోద్దుల మహేందర్,దాసరి గంగారాం,గుమ్మడి మల్లేశం బాలే శ్రీనివాస్,రాగుల సురేష్ చి.గుర్రం మనశ్విని లను తెలుగు వెలుగు సాహితి వేదిక మహానంది జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు జూన్ 30న కరీంనగర్ లో జరిగే కార్యక్రమంలో పురస్కారం అందజేస్తామని తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు
%శ19:36, 29/06/2024ర ం91 80749 52036: జుఅం

## బాల్కొండ లయన్స్ క్లబ్ శవపేటిక ఫ్రీజర్ వితరణ




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన బాల్కొండ లయన్స్ క్లబ్ కు శవపేటిక ఫ్రీజర్ను లయన్స్ క్లబ్ చైర్మన్ జ్ఞాన సాగర్ రెడ్డి వితరణగా గావించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చైర్మన్ సాగర్ జ్ఞాన సాగర్ మాట్లాడుతూ.శనివారం కిసాన్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో బాల్కొండ లయన్స్ క్లబ్ కు ఫ్రీజర్ను అందజేసినట్లు తెలిపారు. తమ తండ్రి కీర్తిశేషులు నల్ల నారాయణరెడ్డి జ్ఞాపకార్థంగా బాల్కొండ మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, ఫ్రీజర్ను అందజేసినట్లు ఆయన తెలిపారు. గల్ఫ్ ప్రాంతంలో ఉన్నవారు,తమ ఆప్తుల అంత్యక్రియలకు బంధువులు, కుటుంబ సభ్యులు అంత్యక్రియలకు వచ్చేవరకు, శవపేటిక ఫ్రీజర్ ను సద్వినియోగం చేసుకొని, ఉపయోగించుకునేందుకు అందించినట్లు ఆయన తెలిపారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకులింగం, స్థానిక బాధ్యులు పోతు ప్రసాద్, మల్లేష్, నరసయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేత



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలం లో గల తాళ్ళ రాంపూర్ గ్రామానికి చెందినబోదాస్ గంగాధర్ ఇటీవల తాటి చెట్టు పై నుండి పడిపోయి మృతి చెందిన విషయం విధితమే. తాళ్ల రాంపూర్ గ్రామానికి చెందిన బోదాసు గంగాధర్ తాడిచెట్టు పైనుండి పడి మృతి చెందిన విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు, ప్రజా సేవకులుముత్యాల సునీల్ కుమార్ రెడ్డి శనివారం రోజున తాళ్లరాంపూర్ గ్రామానికి వెళ్లి మృతుడు బోదాసు కుటుంబాన్ని సందర్శించి బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ నాయకులు, ప్రజా సేవకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించి, తన వంతు పదివేల ఆర్థిక సహాయమును మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతునికుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మండలం లోని పలు గ్రామాల తోపాటు మండల కేంద్రమైన భీంగల్ గ్రామంలో సైతం ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి విచ్చేసి మృతిచెందిన బాధిత కుటుంబాలను సందర్శించి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాలమోహన్ రెడ్డి పరామర్శించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనాల మోహన్ రెడ్డి మెండోరా గ్రామంలో దివంగత కంఠం బాలకృష్ణ కుటుంబాన్ని, మరియు, కంఠం భూపతి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. అనంతరం భీంగల్ మండల కేంద్రంలో ఇటీవల హార్ట్ ఎటాక్ తో మరణించిన సేవ్వ స్వప్న కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబాలకు, కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా అందించడం జరిగింది. మృతి చెందిన బాధిత కుటుంబాలకు, కాంగ్రెస్ పార్టీ ప్రతికార్యకర్తకు, నాయకులకు, కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాలమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఏ పార్టీలో లేని విధంగా కాంగ్రెస్ పార్టీలో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గానీ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గానీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ సైతం కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలువడమే కాకుండా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న, అందించనున్న, అండగా నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన పేర్కొన్నారు.ఆయన వెంట భీంగల్ మండల అధ్యక్షులు బొదిరే స్వామి.పట్టణ అధ్యక్షులు జే.జే. నర్సయ్య,బాల్కొండ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,మెండోర మండల అధ్యక్షులు ముత్యం రెడ్డి,డిసిసి డెలిగేట్ కుంట రమేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు అనంతరావు,యువజన బాల్కొండ అధ్యక్షులు నాగేంద్ర బాబు,వాక మహేష్, పల్లె శేఖర్, రాజేశ్వర్ గౌడ్, సతీష్, రాజేష్, గంగాధర్, కిషన్, రాజేశ్వర్, శివ, సాగర్, రవి, మల్లేష్, ప్రవీణ్, మాలవత్ రవి, లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని తూట్లు పొడిస్తుంది బిజెపినే

### మోదీ హయాంలోనే వంద ఎమర్జెన్సీలు వస్తున్నాయ్

### కాంగ్రెస్ పై విమర్శలు చేస్తే సహించం .. నియోజకవర్గ ఇన్ ఛార్జ్ అంకెం సీతారామ్...!



అక్షరవిజేత,భీమవరం: రాజ్యాంగాన్ని తూట్లు పొడిస్తుంది బిజెపినేనని, రాజ్యాంగాన్ని కాపాడేది ఒక్క కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ భీమవరం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ అంకెం సీతారామ్ అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ హయాంలోనే వంద ఎమర్జెన్సీలు వస్తున్నాయ్ నని, కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల ఓర్వలేక కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అప్పటి బీజేపీ నేత వాజ్ పేయి విమోచన కోసం పాకిస్తాన్ తో యుద్ధం చేసినప్పుడు ఇందిరా గాంధీని దుర్గామాతతో పోల్చారని, బీజేపీ నేతలకు ఆ విషయం గుర్తు లేదా? సభలో ప్రధాని మోదీ ఎందుకు ప్రస్తావించలేదని సీతారామ్ ప్రశ్నించారు. ఎమర్జెన్సీ అంశాన్ని ఆయన ప్రస్తావించడం దురదృష్ట కరమని అన్నారు. ఇందిరా గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించిందని, ఆమె దేశానికి ఏం తక్కువ చేసిందని బీజేపీ నేతలు విమర్శిస్తు న్నారని మండి పడ్డారు. సాగు చట్టాలను తెచ్చి రైతులను హింసించిన బీజేపీ ఈ అంశంపై పార్లమెంట్ లో ఎందుకు చర్చించడం లేదని అన్నారు. పదేళ్లలో బిజెపి ఆంధ్రప్రదేశ్ కు చేసిన అభివృద్ధి చెప్పాలని, ప్రత్యేక హోదనే గాల్లోకి వదిలేశారని అన్నారు. నీట్ రాసిన విద్యార్థులకు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారని, వారికి న్యాయం చేసేందుకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు సోము నాగ కేశవబాబు, ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రెసిడెంట్ చింతగుంట మహేష్, ఎవి రామరాజు,మద్దాల.సాయి కుమార్, గుండె సురేష్, కొల్లి సత్య శ్రీనివాస్, గౌరీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి 46వేల విరాళం



పట్లోళ్ల రాంరెడ్డి
రాంపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి 46వేల రూపాయలు విరాళంగా పట్లోల రామ్ రెడ్డి అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణ అభివృద్ధికి అందరూ సహకరించాలని దాతలు తమ ఇష్ట పూర్వకంగ ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని వారిని భగవంతుడు చల్లగా చూస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్లోల రాజిరెడ్డి ర్యాల అనంతరెడ్డి మందడి బాల్రెడ్డ కోమటి శ్రీనివాస్ లక్ష్మా గౌడ్ అందుకు దేవాలయ కమిటీ రామ్ రెడ్డి పాల్గొని గారికి కృతజ్ఞతలు తెలుపుతూ వెంకటేశ్వర స్వామి వారిని వారి యొక్క కుటుంబాన్ని సదా ఏల కాలం కృపా కటాక్షాన్ని ఇచ్చి కాపాడవలసిందిగా వెంకటేశ్వర దేవాలయ కమిటీ వారు స్వామి వారిని వేడుకున్నారు గోవింద గోవింద గోవిందా భగవంతుని నామాన్ని ఆలకించారు.

## నిజామబాద్ జిల్లాలో ఘటన యువకుని వేధింపులకు భరించలేక... యువతి ఆత్మహత్య..



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
నిజామాబాద్ జిల్లా వర్ని మండలం.యువకుడి వేధింపులు తాళలేక 19 సంవత్సరాల యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతకుంట గ్రామంలో చోటుచేసుకుంది. వర్ని ఎస్ఐ కృష్ణకుమార్ తెలిపిన వివరాల ప్రకారం. చింతకుంట గ్రామానికి చెందిన (19 ) సంవత్సరాల యువతిని పక్క గ్రామమైన తిమ్మాపూర్ గ్రామానికి చెందిన యువకుడు తరచూ వేధిస్తున్నాడని ఈ వేధింపులు తట్టలేక శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు..

## డిఎస్ కు నివాళులర్పించిన ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ



అక్షర విజేత, మోర్తాడ్ : ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఏలేటి అన్నపూర్ణమ్మ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ నాయకులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి మాజీ పీసీసీ అధ్యక్షులు డి. శ్రీనివాస్ ఈరోజు తెల్లవారుజామున మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్నారు. హైదరాబాదులోని మాజీ పీసీసీ అధ్యక్షులు మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని మాజీ పీసీసీ అధ్యక్షులు డి. శ్రీనివాస్ నివాసం ఉంటు కన్ను మూయడంతో డి. శ్రీనివాస్ స్వగృహానికి ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి నాయకులు, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జునరెడ్డి తరలివెళ్లి పి.సి.సి. మాజీ అధ్యక్షులు పార్థివ దేహాన్ని సందర్శించి, ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. డి .శ్రీనివాస్ ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, తెలియజేయడమే కాకుండా, భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధర్యాన్ని అందించాలని వారు కోరారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION

## రిటైర్ అయిన అధ్యాపకుని కి సన్మానం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న చరిత్ర సబ్జెక్టు అధ్యాపకుడు సాయిలు ను శనివారం సాయంత్రం జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్య వ్యవస్థలో అధ్యాపకుడు సాయిలు వృత్తి నిభబద్ధతతో చరిత్ర సబ్జెక్టు బోధిస్తూ 100కు 99 మార్కులు సాధించేలా విద్యాబోధన చేశాడని అభినందించారు. ప్రభుత్వ కళాశాలలో ఇలాంటి అధ్యాపకులు అరుదుగా ఉంటారని ఆయన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నుస్రత్ జహాన్, రిటైర్ అయిన అధ్యాపకుడు సాయిలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల సంఘం అధ్యక్షులు నరసయ్య, ఇతర యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ, బండారి భాస్కర్ సీనియర్ అధ్యాపకులు రాజేశ్వర్, లావణ్య, శైలజ జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపల్ లు అజ్మల్ ఖాన్, యకీనుద్దీన్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ మృతికి ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణకు చెందిన ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ మృతి పట్ల సీఎం నారా చంద్రబాబు నాయుడు సంతాపం తెలియజేసినట్లు, తనను సైతం రమేష్ రాథోడ్ అకాల మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని ఏతొండ రాజేందర్ అన్నారు. తెలుగుదేశం పార్టీతో రమేష్ రాథోడ్ కు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.
ఆదిలాబాద్ ఎంపీగా, జడ్పీ ఛైర్మన్ గా, ఖానాపూర్ ఎమ్మెల్యేగా గిరిజన ప్రజలకు రమేష్ రాథోడ్ విశేష సేవలందించారన్నారు. వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని తెలిపారని ఆయన అన్నారు.

## తండ్రి, నా గురువు అన్ని నాన్నే - నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్



అక్షర విజేత, నిజామబాద్ సిటి : తనకు తండ్రి, గురువు అన్ని నాన్నే నని, పోరాడు, ఎదురొడ్డు, భయపడకు అని రాజకీయల్లో ఓనామాలు నేర్పింది ధర్మపురి శ్రీనివాసే అని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. శనివారం తెల్లవారుజమూన హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో డిఎస్ గుండె పోటుతో మరణించిన విషయం తెలిసిందే. డిల్లీ నుంచి మధ్యహ్నం ఎంపీ అరవింద్, డిఎస్ మరణ వార్త తెలుసుకొని హైదరాబాద్ కి హుటహుటిన తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను ప్రేమించు, ప్రజలకు కొరకు జీవించు అని చెప్పింది (డిఎస్) నాన్నే నని, నాన్న నువ్వు ఎప్పటికి నాతోనే ఉంటావని, ఎప్పటికి నా లోనే ఉంటావని ఆయన అన్నారు. ఏ అపదలో అయిన ఆదుకోనే శీనన్న (డిఎస్) మన మధ్య ఇక లేరని ఆయన ఉద్వేగ భరితంతో మాట్లాడారు. ఐ విల్ విస్ యూ డాడీ అని కొనియడారు.

## వాహనాలను వేలం వేసిన మోర్తాడ్ ఎక్సైజ్ అధికారులు



అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ మండల ఎక్సైజ్ సిఐ గుండప్ప శనివారం రోజున వాహనాలను వేలం వేసినట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లా డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు మోర్తాడ్ మండల ఎక్సైజ్ పరిధిలో పట్టుకున్న రెండు వాహనాలను వేలం వేసినట్లు తెలిపారు. ఒక వారానికి ఫిక్స్ ఎంవిఐ ద్వారా 5,500 కు వేలంపాటగా 6,500 కు బైక్ వేలంలో ఒక వ్యక్తి దక్కించుకున్నట్లు సిఐ తెలిపారు. కండిషన్ లో ఉన్న ఎలక్ట్రిషన్ వాహనం వేలం వేగా జీఎస్టీ తో కలిపి 24,800కు వేలంలో మరో వ్యక్తి వాహనంలో దక్కించుకున్నట్లు తెలిపారు. ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నరెండు వాహనాలను వేలం వేయగా మొత్తం ఆదాయం 31 వేల 300 వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోతుల బాలకోటయ్యకి ఎమ్ ఎల్ సి ఇవ్వాలి...

### జై భీమ్ పీపుల్ జె ఏ సి రాష్ట్ర అధ్యక్షులు సిరింగుల వెంకటరత్నం డిమాండ్...



లిఅక్షరవిజేత,భీమవరం:
ప్రజా రాజధానిఅమరావతి కోసం దళితుల ఆత్మ గౌరవం కోసం వై కా పా ఐదేల్లా పాలనలో ఎదురు తిరిగి పోరాటం చేసిన అమరావతి బహుజన ఐ కా పా అధ్యక్షులు పోతుల బాలకోటయ్యకి శాసన మండలి సభ్యులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తించాలి ఆయనకు ఎమ్ ఎల్ సి ఇవ్వాలని జై భీమ్ పీపుల్ జె ఏ సి రాష్ట్ర అధ్యక్షులు సిరింగుల వెంకటరత్నం డిమాండ్ చేశారు శుక్రవారం ఆయన మీడియా ప్రకటన విడుదల చేసారు వై కా పా ప్రభుత్వం పాలన చరమ గీతానికి ఆంధ్రప్రదేశ్ లో ప్రజలు చేసిన పోరాటాలు ముఖ్య భూమిక నిర్వహించాయని వాటిలో బాల కోటయ్య కూడా చేసిన కృషి అమరావతి నుండి అమెరికా వరకు ప్రశంసలు పొందయాన్ని చెప్పారు నిత్యం ప్రజలు మధ్యనుండి పోరాటాలు చేసిన వారికి ఎమ్ ఎల్ సి ఇవ్వడం ద్వారా చంద్రబాబు విశ్వాసనీయత పెరుగుతుందని ప్రజలు హోర్సిస్తారాణి జై భీమ్ పీపుల్ జె ఏ సి రాష్ట్ర అధ్యక్షులు సిరింగుల వెంకటరత్నం కోరారు ఈ సమావేశంలో సీనియర్ అడ్వాకట్ ప్రకాష్ మరియు విక్టరబాబు జిల్లా అధ్యక్షులు గోపి తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం తో నిండు రెండు ప్రాణాలు కాపాడిన డాక్టర్ సంపత్ కుమార్

### మానవత్వంతో 158 సార్లు రక్తదానం చేసిన రికార్డు





అక్షర విజేత,తాండూరు
తాండూర్ నియోజకవర్గం లోని రికార్డు స్థాయిలో 158. సార్లు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటి చెప్పిన బాలాజీ నర్సింగ్ హెూమ్ డాక్టర్ సంపత్ కుమార్, శనివారం కోడంగల్ మండలం దౌల్తాబాద్ గ్రామానికి చెందిన మద్దూరు మహేష్ భార్య హర్షిత డెలివరీ కోసం రక్తం అవసరమని అక్కడ ఉన్న డాక్టర్లు చెప్పడంతో హర్షిత అన్న ద్వార విషయం తెలుసుకున్న బాలాజీ నర్సింగ్ హెూమ్ డాక్టర్ సంపత్ కుమార్, తాండూరు జిల్లా మాత శిశు ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారు. గర్భిణీ కోసం రక్తదానం చేయడం పట్ల కుటుంభీకులు డాక్టర్ సంపత్ కుమార్కు ధన్యవాదాలు తెలిపారు. అన్నదానం ఒక పూట కడుపు నింపుతుంది. రక్తదానం ఒక జీవితాన్ని నిలబెడుతుంది.

## హత్య కేసులో నిందితులు అరెస్టు



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో ఈనెల 27న జరిగిన రైతు హత్య కేసును పోలీసులు ఛేదించారు. గ్రామానికి చెందిన రైతు రాగుల అశోక్ అనే రైతును అదే గ్రామానికి చెందిన చేవూరి రమేష్ కుటుంబ సభ్యులు పొలం గట్టు వివాదంలో హత్య చేసినట్టు రామాయంపేట సిఐ వెంకట్ రాజా గౌడ్ తెలిపారు. హత్య చేసిన అనంతరం పరారీలో ఉన్న చేవూరి రమేష్ , అతని భార్య వెంకటలక్ష్మి, కుమారులు వినయ్ తేజ, భరత్ తేజ అనే నలుగురిని శనివారం అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిందితులను పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు కేసు త్వరగా ఛేదించిన రామాయంపేట ఎస్సై రంజిత్ హెడ్ కానిస్టేబుల్ వీరన్న కానిస్టేబుల్ నాగభూషణం సాజిద్ కుమార్ శ్రీనివాసులను సిఐ అభినందించారు

## విద్యార్థులకు సీజనల్ వ్యాధులపట్ల అవగాహనా



అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలం తక్కలపెల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,నీళ్లు నిలువ ఉండకుండా జాగ్రత్తగా చూసుకోవాలని,లేదంటే డెంగ్యూ,మలేరియా, బోధకాలు(పైలేరియా ),చికెన్ గున్య జ్వరాలు వచ్చే అవకాశలు ఉంటాయని,ప్రతి రోజు నీళ్లు నిలువ ఉండకుండా డ్రై డే పాటించాలని,ఎప్పటికప్పుడు వేడివేడి ఆహారాన్ని మాత్రమే తినాలి లేదంటే టైఫాయిడ్ జ్వరాలు వచ్చే అవాకాశం ఉంటదని తెలిపారు.
కార్యక్రమంలో డిఎంహెచ్వో ఎన్ శ్రీనివాస్,ఏంఓ డాక్టర్ మౌనిక,ఎన్సిడి సూపర్ వైసర్ మురళి,ఎంపిహెచ్ఈఓ శ్రీధర్,వంశీ, ఎంఎల్ హెచ్ పి ప్రార్ధన,ఆశాలు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలు ప్రేమగా శీనన్నగా పిలుచుకొనేవారు -మాజీ మేయర్ ధర్మపురి సంజయ్



ప్రజలు ప్రేమగా శ్రీనన్నగా పిలుచుకొనే వారని, ప్రస్తుతం ఆయన మన మద్య ఇకలేరని, ఆయన మరణం తనను తీవ్రంగా కలచివేసిందని డిఎస్ పెద్ద కుమారుడు, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ కంటతడిపేడుతూ మట్లాడారు. కొన్ని దశాబ్దాల పాటు రాజకీయాల్లో మకుటంలేని మహారాజుగా వెలుగొందారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు రెండుసార్లు పీసీసీ అధ్యక్షుడిగా, రాజ్య సభ సభ్యుడిగా, మంత్రిగా కొనసాగడం డిఎస్ కే చెల్లిందన్నారు. ఆదివారం ఉదయం నిజామాబాద్ నగరంలోని బైపాస్ రోడ్డులో ప్రభుత్వ లాంచనాలతో అంతక్రియలు జరగనున్నాయని అన్నారు.

## ఎంపిడిఓ పదవివిరమణ కార్యక్రమంలో పాల్గొన్న...





అక్షర విజేత గద్వాల్ జూన్ 29/
జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ...
జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం ఎంపిడిఓ కార్యాలయంలో విధులు నిర్వహించిన పదవీ విరమణ పొందుతున్న మహ్మద్ జబ్బార్ పదవీ విరమణ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరైన్నారు...అనంతరం సరితమ్మ మాట్లాడుతూ మండల పరిషత్ అధికారిగా విధులు నిర్వహించి,తన సేవలను ప్రజలకు ప్రజాప్రతినిధులకు సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న అధికారి యొక్క సేవలు,రిటైమెంట్ అనంతరం పంచుకోవాల్సిన భాద్యత మనపై ఉంటుందన్నారు...
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారుఅనంతరం సరితమ్మ మాట్లాడుతూ మండల పరిషత్ అధికారిగా విధులు నిర్వహించి,తన సేవలను ప్రజలకు ప్రజాప్రతినిధులకు సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న అధికారి యొక్క సేవలు,రిటైమెంట్ అనంతరం పంచుకోవాల్సిన భాద్యత మనపై ఉంటుందన్నారు...
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు


STAY CONNECTED
SUBSCRIBE
ENABLE
NOTIFICATION

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
ఆదివారం జూన్ 30,2024
హైదరాబాద్

## ఇంజనీరింగ్ అధ్యాపకులు టెక్నాలజీని ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలి ...



అక్షరవిజేత,భీమవరం:
ఇంజనీరింగ్ విద్యలో కంప్యూటర్స్ విద్యకు విద్యార్థులు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నందున అధ్యాపకులు కూడా ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చు కునేందుకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ప్రముఖ సాఫ్ట్వేర్ రంగ నిపుణు లు సీనియర్ ఇంజనీర్ బ్లాక్ చైన్ క్లౌడ్ డెవలపింగ్ నిపుణులు పి ప్రదీప్ కుమార్ అన్నారు. కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఇంటర్నెట్ ఆఫ్ కింగ్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ ఇంక్లూడింగ్ బ్లాక్ చైన్ టెక్నాలజీ) విభాగం ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అండ్ బ్లాక్ చైన్ అంశంపై వారం రోజులపాటు జరిగిన అధ్యాపక శిక్షణ శనివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి సి ఐ సి హెడ్ డాక్టర్ కె.వి. కృష్ణంరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు మాట్లాడుతూ తమ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంతోపాటు, అధ్యాపకులు నూతన టెక్నాలజీని అధ్యయనం చేసేందుకు ఎక్కువ అవకాశాలు కూడా కల్పిస్తుందని వివరించారు. అధ్యాపకులు కూడా ఇటువంటి అవకాశాలు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు నూతన టెక్నాలజీ అందించాలని సూచించారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ వి చంద్రశేఖర్, డాక్టర్ రవి కిరణ్ వర్మ, డాక్టర్ డి ఎన్ ఎస్ బి కవిత తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన అధ్యాపకులకు సర్టిఫికెట్లు అందించారు.

## దాతలందిస్తున్న సహకారాలను సద్వినియోగం చేసుకోవాలి...

**ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా విద్యార్థికి సైకిల్ అందజేత....**



అక్షరవిజేత,భీమవరం :
విద్యకు పెద్దపీట వేసిన రాష్ట్ర ప్రభుత్వ స్ఫూర్తితో భీమవ రంలో దాతలు ముందుకు వస్తున్నారని, ఎన్నో ఏళ్లుగా భీమవరంలో ఎంతో మంది దాతలు చదివిస్తున్నారని, వారంతా ఉన్నత స్థాయికి చేరుకున్నారని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ( అంజిబాబు) అన్నారు. భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు కార్యాలయంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్రతిభ కలిగిన పేద విద్యార్థికి ఉచితంగా సైకిల్ అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ భీమవరంకు దాతలు కొదవలేదని, పేద విద్యార్థులకు సహకారం అందించడం దాతలు ఎల్లప్పుడూ ముందు ఉంటున్నారని, దాతల సేవలు ఎనలేనివని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ చినరంగనిపాలెం మున్సిపల్ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న మిత్తిరెడ్డి కవ్యకు దాతలు సరిపిడకల రామకృష్ణ సౌజన్యంతో ఉచితంగా సైకిల్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించామని అన్నారు. ఇటువంటి ప్రతిభ కలిగిన విద్యార్థులకు సహకారం ఎప్పుడు అందిస్తూనే ఉంటామని అన్నారు. కార్యక్రమంలో మైలబత్తుల ఐజాక్ బాబు, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, చెల్లబోయిన గోవింద్, కొంద్రు శ్రీనివాస్, వబిలిశెట్టి రామకృష్ణ, పులపర్తి శ్రీను తదితరులు చినరంగనిపాలెం మున్సిపల్ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న మిత్తిరెడ్డి కవ్యకు దాతలు సరిపిడకల రామకృష్ణ సౌజన్యంతో ఉచితంగా సైకిల్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించామని అన్నారు. ఇటువంటి ప్రతిభ కలిగిన విద్యార్థులకు సహకారం ఎప్పుడు అందిస్తూనే ఉంటామని అన్నారు. కార్యక్రమంలో మైలబత్తుల ఐజాక్ బాబు, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, చెల్లబోయిన గోవింద్, కొంద్రు శ్రీనివాస్, వబిలిశెట్టి రామకృష్ణ, పులపర్తి శ్రీను విద్యార్థులకు సహకారం ఎప్పుడు అందిస్తూనే ఉంటామని అన్నారు. కార్యక్రమంలో మైలబత్తుల ఐజాక్ బాబు, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, చెల్లబోయిన గోవింద్, కొంద్రు శ్రీనివాస్, వబిలిశెట్టి రామకృష్ణ, పులపర్తి శ్రీనుతదితరులు పాల్గొన్నారు..

# ఆరాధ్య దైవం అంజన్న సేవలో

## ఏపీ డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్

**ఏపీలో విజయంతో మొక్కులు చెల్లింపు ప్రత్యేక పూజలు**

**దారి పొడుగునా ఘన స్వాగతం**

**అభిమానులు కార్యకర్తలతో కిక్కిరిసిన సేవలు ఆలయ పరిసరాలు**







అక్షర విజేత మల్యాల కొండగట్టు
తనకు పునర్జన్మను ప్రసాదించిన ఇలవేల్పుగా అత్యంత ఆరాధ్య దైవంగా భావించే తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని వారాహి అమ్మవారి దీక్షలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ శనివారం మధ్యాహ్నం 1 గంట సమయంలో దర్శించుకున్నారు వేద పండితులు అర్చకులు ఆలయ అధికారులు ఆయనకు మేళ తాళాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.ఆలయ ఈవో మరియు వేద పండితులు అర్చకులు స్వామి వారి చిత్రపటాన్ని పవన్ కళ్యాణ్ కు అందజేశారు.

ఏపీలో ఎన్నికల ముందు విజయం కోసం 2023 జనవరి 20 వ తేదీన వారాహి వాహన పూజతో పాటు కొండగట్టు అంజన్నను దర్శించుకున్న తర్వాత పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారానికి వెళ్లి కూటమితో ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించి ఏపీ డిప్యూటీఎం సీఎంగా బాధ్యతలు చేపట్టడంతో స్వామి మొక్కులు చెల్లించి ఆశీస్సుల కోసం దర్శనానికి వచ్చారు.

ఉదయం 11 గంటలకు కొండగట్టు చేరుకుంటారన్న సమాచారంతో ఉదయం నుంచి భారీగా తరలివచ్చిన అభిమానులు కార్యకర్తలు తరలి రావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయింది.

ఉదయం 7 గంటలకు మాదాపూర్‌లోని తన నివాసం నుంచి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరిన కొండగట్టుకు పవన్ కళ్యాణ్ కు దారి పొడుగునా అభిమానులు కార్యకర్తలు గజమాలలతో ఘన స్వాగతం పలికారు.అంజన్న దర్శనానికి వచ్చిన పవన్ కళ్యాణ్ అభిమానులకు కార్యకర్తలకు అభివాదం చేస్తూ దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం అయ్యారు.

**ఏపీ డిప్యూటీ సీఎం మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్**
ఏపీ డిప్యూటీ సీఎం హోదాలో అంజన్న దర్శనానికి



వచ్చిన పవన్ కళ్యాణ్ కు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్,ఎస్పీ అశోక్ కుమార్,ఆర్డీఓ మధు సుధన్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.

**కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన ఎస్పీ అశోక్**
అత్యంత అభిమానులు కల హీరో మరియు ఏపీ డిప్యూటీ సీఎం గా హోదా ఉండడంతో అంజన్న దర్శనానికి వచ్చిన పవన్ కళ్యాణ్ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ రఘు చందర్,సీఐ నీలం రవి మరియు సిఐలు ఎస్ఐలు సుమారు 200 నుండి 300 మంది పోలీస్ సిబ్బందితో అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేసి పర్యటనను ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతం చేశారు.

# సాక్షి దినపత్రిక కథనాన్ని ఖండిస్తున్నాం....

## - గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు...



అక్షర విజేత గద్వాల్
పదవుల వేలం పాట పేరుతో... శనివారం సాక్షి దినపత్రికలో గద్వాల ఎడిషన్ లో ప్రచురితమైన ఓడివర్చిన కథనాన్ని గద్వాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు..

గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి 1.75 కోట్ల రూపాయలు తీసుకున్నట్లు వచ్చిన వార్త కేవలం ప్రత్యర్థులు, ఆయా పార్టీ నాయకుల మెప్పు కోసం రాసిన వార్త గా అభివర్ణిస్తున్నాం....

రాష్ట్ర అధికార కాంగ్రెస్ పార్టీ విధాన నిర్ణయం, కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆలోచన మేరకు, నామినేట్ పదవులను భర్తీ చేయాల్సి ఉంటుందని, అంతేకాక ఆయా కమిటీలు, కార్యవర్గలకు సామజిక సమతౌల్యతను పాటించాల్సి ఉంటుందని గద్వాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తేల్చి చెప్పారు...

గద్వాల కాంగ్రెస్ పార్టీ అది నాయకత్వంపై కొంతమంది గిట్టని వారు చేస్తున్న దుష్ ప్రచారాని,అవాకులు,చావాకులుగా మార్చి ఒక అబద్దపు కథనాన్ని పత్రికలే వ్రాయటం,సాక్షి లాంటి విశ్వసనీయమైన దినపత్రికకు తగదని హితవు పలికారు... భవిష్యత్తులో ఇలాంటి ఓడివర్చిన కథనాలను ప్రచురిస్తే సంబంధిత బాధ్యులపై చట్టపరమైన లీగల్ చర్యలకు పునుకుంటామని హెచ్చరించారు...కాంగ్రెస్ పార్టీ సముద్రం వంటిదని భిన్న అభిప్రాయాలకు స్థానం ఉంటుందని,పార్టీ అని శాఖలోను అంతర్గత ప్రజాస్వామ్యం ఉంటుందని, ఆ మేరకు పార్టీ జరిపిన చర్చలను చిలుకలు,పలుకులు గా చిత్రీకరిస్తూ వార్తగా మలచడం మనుకోవాలని సాక్షి దినపత్రికకు విజ్ఞప్తి చేస్తున్నాం...మా ఖండానను మరోమారు కోరుతున్నాము...గతంలో కుడా అనేక తప్పుడు కథనాలను ప్రచురించి గద్వాల కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టాన్ని కాలుగజేసిన సంగతిని కుడా మరోమారు గుర్తు చేస్తున్నాం...ఈ పరంపరను ఇంకముందు కొనసాగించ కుండా ఉంటారని గద్వాల కాంగ్రెస్ పార్టీ తరపున ఆశభవన్ని వ్యక్తం చేస్తున్నాంఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ గంజిపేట్ శంకర్, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, గట్టు కృష్ణమూర్తి, అమరావాయి కృష్ణారెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, మాల శ్రీనివాసులు, గట్టు సత్యనారాయణ, చింతలకుంట గోవర్దన్,జంగం శేఖరయ్య,కోత్త గణేష్ తదితరులు ఉన్నారు..